17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 02 మే 2024 | పేజీలు 11

# గెలిపించుకోండి..గుర్తుంచుకుంటాం



- మునిరత్నంకు జగన్ ఆప్యాయ పలకరింపులు
- పార్టీ గెలుపుకు కృషి చేయాలని అనంత బలిజ నేతకు పిలుపు
- పార్టీ కండువా కప్పి వైసిపిలోకి సాదర స్వాగతం

**అనంతపురం మేజర్ న్యూస్ :** 2024 లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి చేత ముని"రత్నం"గా పిలవబడుతున్న సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డినీ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్, ఆప్యాయ పలకరింపులతో వైసిపి పార్టీలోకి కండువా కప్పి ఆయన్ను సాదర స్వాగతం పలికారు. వైసిపి మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని

మిగతా 4లో

# మ్యానిఫెస్టోతో ప్రకాష్ రెడ్డికి వణుకు

- మీ మ్యానిఫెస్టోతో వైసీపీ నేతలంతా డీలా పడిపోయారు..
- నువ్వు కాంట్రాక్టర్లను బెదిరించడం వలనే రోడ్ల పనులు ఆగాయి..
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు..



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి మ్యానిఫెస్టో చూసి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి వణుకు మొదలైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె రాప్తాడు మండలం పాలబావి, చెర్లోపల్లి, గోళ్లపల్లి, చాపట్ల, హంపాపురం గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ఆమెకు పూల వర్షంతో స్వాగతం పలికారు. భారీ గజమాలలతో ఆమెను సత్కరిస్తూ కార్యకర్తలు, నాయకులు అభిమానం చాటుకున్నారు.

మిగతా 2

## మైనార్టీల సబ్‌ప్లాన్ అమలు

# దేశ చరిత్రలోనే మైలు రాయి లాంటిది

- జగన్ ముస్లింల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారు..
- ముస్లింల ఆర్థిక సామాజిక అభివృద్ధికి జగన్ కృషి చేశారు..
- ముస్లింల పక్షపాతిగా రాజకీయంగా ఎంతో లబ్ధిని చేకూర్చారు..
- రాష్ట్రవ్యాప్తంగా ముస్లింల ఔన్నత్యాన్ని చాటి చెప్పారు..
- హిరాపురం ఫయాజ్ బాషా , వైసిపి మైనారిటి విభాగ రాష్ట్ర నాయకులు, చైర్మన్ ఫయాజ్ బాషా ట్రస్టు

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** ఏపీ మైనార్టీస్ కాంపోనెంట్ చట్టం (సబ్ ప్లాన్) పారదర్శకంగా అమలు చేసిన వైఎస్ జగన్ చిత్తశుద్ధికి నిదర్శనమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు, హీరాపురం ఫయాజ్ బాషా ట్రస్ట్ చైర్మన్ హిరాపురం ఫయాజ్ బాషా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతిగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను వారికి అందజేశారు. ముస్లింలను రాజకీయంగా అభ్యున్నతి సాధించేందుకు వారికి రాష్ట్రవ్యాప్తంగా పదవులను కేటాయించి వారికి సముచిత స్థానాన్ని కల్పించారు. గతంలో ఉన్న పాలకులు కేవలం ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప వారికి ఎలాంటి పదవులను కేటాయించక ముస్లింలను తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలకు సముచిత స్థానాన్ని కల్పించి వారికి ఆర్థికంగా సామాజికంగా అభ్యున్నతి



సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని కొనియాడారు. ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా గుర్తింపు అందించి ముస్లిం మైనార్టీల కోసం వారి పట్ల ఆయనకున్న ప్రేమను చాటుకున్నారని తెలియజేశారు. 2019-24 మధ్య కాలంలో డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్, నాన్ డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ ద్వారా ముస్లిం మైనార్టీలకు దాదాపుగా 25వేల కోట్ల రూపాయల సంక్షేమానికి ఖర్చు చేయడం దేశంలోనే ముస్లిం మైనార్టీల కొరకు ఇంత పెద్ద మొత్తం ఖర్చు చేసిన తొలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని హిరాపురం ఫయాజ్ బాషా పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే ముస్లిం మైనార్టీల సంక్షేమానికి వైసీపీ మేనిఫెస్టో 2024లో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలు మరలా యధాతథంగా అమలు చేసే విధంగా హామీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడం ముస్లిం మైనార్టీల చరిత్రలో మైలు రాయి లాంటిదని హిరాపురం ఫయాజ్ బాషా పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు అమలు చేసే, అమలు చేసిన హామీలను మ్యానిఫెస్టోలో పేర్కొనడం ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశ్వసనీయత

మిగతా 2లో

## వైసీపీ మ్యానిఫెస్టోలో బొమ్మలు తప్ప

# అభివృద్ధి గురించిన అంశం లేదు

- వైసీపీ మంత్రిలాగా నేను దోచుకోనని... సేవకుడిగా సేవ చేస్తా
- ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో అమిలినేని సురేంద్ర బాబు

శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ వైసీపీ మేనిఫెస్టో చూస్తే జగన్ బొమ్మ, వాళ్ల నాన్న బొమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ తప్పితే అందులో ఏమి లేదు. ఏమి చేయలేమని వాళ్ళు ఉత్త మేనిఫెస్టో పెట్టారు. టీడీపీ మీనిఫెస్టోలో ప్రజలకు అవసరమైన ప్రతి ఒక్కటి పొందుపర్చాము. తెలుగుదేశం పార్టీని 42ఏళ్లుగా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటున్నారు. వాళ్లందరికి అండగా ఉంటాం. పోలేపల్లి పెద్ద పంచాయతీ ఏమి సమస్యలు ఉన్నా వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తాం. కళ్యాణదుర్గం మంచి ఆసుపత్రి నిర్మించెందుకు ప్రణాళికలు తయారు చేసుకు న్నాం రాబోయే రోజుల్లో కార్పొరేషన్ ల ద్వారా ఋణాలు మంజూరు చేయిస్తాం. అదే గతంలో ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసి అక్రమాలు చేసి ఇక్కడి నుంచి పారిపోయింది. నేను అభివృద్ధి చేయడానికే వచ్చా, అక్రమాలు చేయాల్సిన అవసరం నాకు లేదు, రాదన్నారు. మన ముందున్న లక్ష్యం తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుందాం. ఆయన వస్తే మనకు అభివృద్ధి, సంక్షేమం రెండు అందుతాయని తెలిపారు. ఇప్పటి వరకు గ్రూప్ లు ఉండేవి ఇక ఒకే గ్రూప్ అది చంద్రబాబుది, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా నాదృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తామన్నారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, బ్రహ్మ సముద్రం మండల తెలుగుదేశం పార్టీ, నాయకులు, ర్యకర్తలు, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి...

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా

- ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మండల వ్యాప్తంగా నెలకొన్న తాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం చూపుతానని కూటమి అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు. 10, 14వ వార్డులతో పాటు తలారి వీధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంతకు మునుపు కామన్న వద్ద మాబు సుభాని కట్ట వద్ద వై. మధుసూదన్ రెడ్డి తరుపున ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆయనకు



అల్లా ఆశీర్వచనం అందజేశారు. కాంగ్రెస్ గ్యారంటీలకు సంబంధించి కరపత్రాలను ప్రతి ఒక్కరికి పంచిపెట్టారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి చోట ఓటర్లు తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రెండు వారాలు గడిచినా తాగునీరు సక్రమంగా రావడం లేదని వాపోయారు.

మిగతా 2లో

## చల్లటి మజ్జిగతో దాహం తీరుస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలోని సర్వజన ఆసుపత్రి ఎదుట ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ ప్రభుత్వ శాఖల్లో రిటైర్డ్ అయిన టువంటి ప్రభుత్వ ఉద్యోగ మిత్రులు ,రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి రాజశేఖర్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారులు యుఎస్ఎన్ రాజు, యు, చంద్రశేఖర్ రెడ్డి శ్రీరాములు,దివాకర్ సుందర్ రాజు ఒక మిత్ర బృందంగా వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ ఫ్రెండ్స్ కలిసి మండటి ఎండల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన వారితోపాటు రోగుల, బంధువులు, రోడ్డున పోతున్నటువంటి ప్రజలు వీరు ఏర్పాటు చేసినటువంటి మజ్జిగ కేంద్రం వద్ద బారులు తీరుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఎండలు మండిపోవడంతో పట్టణంలో వివిధ పనుల నిమిత్తం వచ్చినటువంటి ప్రజలు తాగు నీటి కోసం దాహంతో అల్లాడిపోతున్నటువంటి సందర్భంలో వీరు ఏర్పాటు చేసినటువంటి మజ్జిగ కేంద్రం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తున్నది. ఈ మరికొందరు దాతలు ముందుకు వస్తే మరింత విజయవంతంగా ఈ మజ్జిగ కేంద్రాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు,

## సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నదే

### – వైసిపి నాయకులు బత్తల వెంకట రమణ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్ కు మద్దతుగా వైకాపా నాయకులు సర్పంచ్ పంచ రత్నమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా వైకాపా రాష్ట్ర నాయకులు బత్తల వెంకట రమణ హాజరయ్యారు. సర్పంచ్ నేతృత్వంలో ఘన స్వాగతం పలికా రు. మండల కేంద్రము లో పుర వీధుల గుండా ఆయన కలియ తిరు గుతూ ఇంటింటా కర పత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇంటింటా ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నెరవేర్చే ఘనత ముఖ్యమంత్రి దని చేయగలమో అది మాత్రమే ధైర్యంగా చెప్పి ఓటు అడుగే దమ్ము మాముఖ్య మంత్రి కే సొంతం అన్నారు. పెద ప్రజలకు అండగా నవరత్నాలను నియ మించి అర్హులైన ప్రతి ఒక్కరికి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వారికి అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దన్నారు. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి అభివృద్ధి కి తోడుగా నిలవాలని తెలిపారు. జట్పిటీసీ బసిరెడ్డి అనితా విశ్వ నాథ్ రెడ్డి, రాష్ట్ర పాల ఎకీల డైరెకర్ట్ దశరథ రామయ్య నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జే.సి.యస్ కన్వీనర్ సమీవుల్లా, ఆగ్రో కమిటీ చైర్మన్ ముస్తఫ, సర్పంచ్ హైటెక్ రమణా, వార్డు మెంబర్ బాబా, మాజీ వార్డ్ మెంబర్ రమణమ్మ, పోలీస్ చిన్న రెడ్డెప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా కార్యాలయంలో మేడే వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రపంచ కార్మిక దినోత్స వం (మేడే) వేడుకలను బుధవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాల యంలో వైయస్ఆ ర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే కేక్ ను వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య, రాష్ట్ర కార్యదర్శి రాగే పరశురాం, జిల్లా పరిషత్ చైర్ ర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి చైర్పర్సన్ ఏం లిఖిత, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైఎస్ఆర్సిపి నాయకులు అశ్వర్థ నాయక్, కె.వి రమణ, ఉమ్మడి మధుసూదన్ రెడ్డి తదితరులు కేక్ కట్ చేసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కార్మికుల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ వైసీపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి – యుటిఎఫ్ పిలుపు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : మే డే ను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ అనంతపురము జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ సుబ్బరాయుడు అధ్యక్షతన అనంతపురము యుటిఎఫ్ భవన్ లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. దేశ ఆర్థిక పురోగాభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. కార్మికులు, కర్షకులు దేశానికి రెండు కళ్ళ లాంటి వారని,నిరంతరం వారు స్వేదం చిందిస్తూ దేశ ప్రగతికి పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు బి కే నారాయణ చంద్రశేఖర్ రెడ్డి వీరేశ్వరాచారి నాగేంద్ర శేషప్ప హెంగ్రీ భాష ప్రజ్ఞ సురేష్ కొండప్ప పవన్ కుమార్ గంగాధర్ బాలసుబ్రమణ్యం టౌన్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# మ్యానిఫెస్టోతో ప్రకాష్‌రెడ్డికి వణుకు

**మొదటి పేజీ తరువాయి**

రోడ్ షోలు, ఇంటింటా ప్రచారాలు నిర్వహిస్తూ.. ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఈ ప్రభుత్వంలో గ్రామాలు ఎంత అధ్వాన్న స్థితికి చేరుకున్నాయో మీకు తెలుసన్నారు. రోడ్లు, తాగునీటి సమస్య, కమ్యూనిటీ భవనాలు ఇలా అనేక సమస్యలు కనిపిస్తున్నాయని.. ఈ ఐదేళ్లలో ఒ?క్క పని కూడా చేయలేదన్నారు. ఈ గ్రామాల్లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది నా హయాంలోనేనని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడ రోడ్డు పనులు ప్రారంభించామని.. కానీ వైసీపీ వచ్చాక ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆ పనులు మరో కాంట్రాక్టర్ కు వెళ్లేలా చేశారన్నారు. వారితో కూడా పనులు చేయించకుండా కమీషన్ల కోసం బెదిరించారన్నారు. ఈ పరిస్థితితో ఆ కాంట్రాక్టర్ పారిపోయారని.. అందుకే రోడ్లు ఇంత అధ్వాన్నంగా ఉన్నాయని సునీత అన్నారు. ఎమ్మెల్యే సోదరుల అరాచకాల గురించి చెప్పాలంటే.. రోజులు సరిపోవన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కలసి విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టో చూసి ప్రకాష్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. ఇప్పటికే ఓటమి తప్పదని భావిస్తున్న తరుణంలో ఈ మ్యానిఫెస్టో రావడంతో ప్రకాష్ రెడ్డి ఉన్న కొద్దిపాటి ఆశలు గల్లంతయ్యాయన్నారు. అందుకే పిచ్చిపట్టినట్టు మాట్లాడుతున్నారని సునీత విమర్శలు చేశారు. వైసీపీ మ్యానిఫెస్టోపై ఆ పార్టీ శ్రేణులు కూడా సంతోషంగా లేరన్నారు. ఇప్పటికే కూటమి మ్యానిఫెస్టో జనంలోకి వెళ్లిందని.. దీనిపై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు.

## మైనార్టీల సబ్‌ప్లాన్ అమలు దేశ చరిత్రలోనే మైలు రాయి లాంటిది..

**మొదటి పేజీ తరువాయి**

మరోసారి రుజువు అయిందని హిరాపురం ఫయాజ్ బాషా కొనియాడారు. తన తండ్రి కన్నా నాలుగు అడుగులు ముందుకు వేసి ముస్లిం మైనార్టీలకు ఉన్న 4% రిజర్వేషన్లను యధాతథంగా అమలు చేస్తూ, ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తించి ముస్లిం మైనార్టీల పక్షపాతిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని హిరాపురం ఫయాజ్ బాషా స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్లను తూట్లు పొడుస్తామని చెబుతున్న కుహనా లౌకిక వాద పార్టీ అయిన టీడీపీ, జనసేనలు మతోన్మాద పార్టీలతో జత కలిసి మైనార్టీల రిజర్వేషన్ల ఫలాలు వారికి అందకుండా ఉండేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని హిరాపురం ఫయాజ్ బాషా దుయ్యబట్టారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మ్యానిఫెస్టోలో హామీ పట్ల ఫయాజ్ బాషా హర్షం వ్యక్తం చేశారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా

**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. తాగునీటి సమస్యను పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు ఘోరంగా వైఫల్యం చెందినట్లు విమర్శించారు. కళ్ళేదుటే తుంగభద్ర, కృష్ణా జలాలు ప్రవహిస్తుంటే వాటిని సమ్మర్ స్టోరేజీలో నింపుకోలేని దుస్థితి అధికారుల్లో నెలకొందని గుర్తు చేశారు. భవిష్యత్తు నీటి ఎద్దడి పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వారు అమలు చేయనున్న గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. రైతులకు రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తనయుడు వై. అవినాష్ రెడ్డి మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అక్కడ యువనేతకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇండియా కూటమిని ఆశీర్వదించి, ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి హస్తము గుర్తుకు తమ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోనియా సీనా, సుధాకర్, హమీద్, సూహేబ్, శ్రీనివాసులు, సిపిఐ నాయకులు మల్లికార్జున, మనోహర్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి. వినోద్ కుమార్



**బెలుగుప్ప మేజర్ న్యూస్** :సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని, ఇందుకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి .వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం రాత్రి బెలుగుప్ప మండలం కాలువపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 220, 221 పోలింగ్ కేంద్రాలను, కోనాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 211 పోలింగ్ కేంద్రాన్ని, వెంకటాద్రిపల్లి గ్రామంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 208 పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కాలువపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కోనాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలను సజావుగా జరిగేలా చూడాలని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, గుంతకల్లు డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శివ, ఎంపీడీవో సుబ్బరాజు, డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీరా, ఏవో పృథ్వి సాగర్, బిఎల్ఓలు, పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి.. మెజార్టీతో గెలిపించండి – వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : జగనన్న మాట ఇచ్చారంటే ఎంత కష్టమొచ్చినా నెరవేర్చి తీరుతారని, అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని శింగనమల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. యల్లనూరు మండలం శింగవరం, ఎస్.కొత్తపల్లి, గొడ్డుమర్రి, చింతకా యమంద, కొడవండ్లపల్లి, ఆరవేడు, బుక్కాపురం గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైఎస్ఆర్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలిసి వీరాంజనేయులు చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ.. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఆయా కుటుంబాలకు జరిగిన సంక్షేమాన్ని వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ..సంక్షేమ పథకాల తో పాటు అభివృద్ధి కొనసాగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ఇలాంటి గొప్ప సంక్షేమం మళ్లీ మనకి కావాలంటే రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్ సిఐటియు కార్యాలయంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయ ఆవరణంలో రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు సిఐటియు జెండాను కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి పిఎం మండల సహాయ కార్యదర్శి సీనప్ప, మురళి, వీరాంజనేయులు, కార్మిక నాయకులు శ్రీకాంత్ వర్మ, ముత్యాలప్ప, అంగన్వాడి నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశంలో చేరిన 50 కుటుంబాలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం నేసేపేట ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం 50 కుటుంబాలు రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని పసుపు తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నేసేపేట ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలోకి చేయడం జరిగింది అన్నారు. మన ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఇద్దరు బీసీ నాయకులు అన్నారు. వీరిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు, కన్వీనర్ కలేకుర్తి లాలేప్ప, బిటి రమేష్ బాబు, నాగేపల్లి వెంకటేశులు, రైతు డిపో చాంద్ భాషా, 50 కుటుంబాల సభ్యులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



## పోలీసుల విస్తృత తనిఖీలు

**–ఇద్దరి అరెస్టు... 768 టెట్రా పాకెట్లు, ద్విచక్ర వాహనం సీజ్**

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి.హీరేహాళ్ పోలీసులు మండల పరిధిలోని పాత హడగిలి చెక్ పోస్టు, పరిసరాలలో గట్టి నిఘా వేశారు. కర్నాటక నుండి అక్రమంగా మద్యం జిల్లాలోకి ప్రవేశించకుండా నిరంతర తనిఖీలు చేపట్టారు. పాత హడగిలి గేట్ చెక్ పోస్టు వద్ద గొడిశలపల్లికి చెందిన నారాయణరెడ్డి, వీరేష్ లను పట్టుకున్నారు. కర్నాటకలోని వెంకటాపురం నుండి కొనుగోలు చేసి ఈ ఇద్దరు ద్విచక్ర వాహనంపై తీసుకొస్తున్న 768 కర్నాటక మద్యం టెట్రా పాకెట్లు, ద్విచక్ర వాహనం సీజ్ చేశారు. కర్నాటక సరిహద్దు గ్రామాలలో టెట్రా పాకెట్లు కొనుగోలు చేసి గొడిశలపల్లిలో అధిక ధరలకు విక్రయించాలని అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డారు. వీరిలో నారాయణరెడ్డిపై 2022 సంవత్సరంలో ఎక్సైజ్ కేసు నమోదయ్యింది. అని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వివరాలు తెలిపారు.



## ఘనంగా మే డే

**విడపనకల్లు, మేర్ న్యూస్ :** మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘం హమాలీ యూనియన్ మేడే కార్యక్రమం హమాలీ యూనియన్ ఆటో యూనియన్ ఒక దగ్గరికి చేరి జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. మండల హమాలి యూనియన్ అధ్యక్షుడు ఉల్లిగన్న మాట్లాడుతూ కార్మికులకు ఇన్సూరెన్స్ మరియు ఆరోగ్య రీత్యా మరిన్ని సేవలు అందించాలని తమను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రంగారెడ్డి, హమాలీలు, చిన్న ఉల్లిగన్న, నాగరాజు, రమేష్, నారాయణ, గంగాధర, సి ఎర్ర స్వామి, పులిగప్ప, హరి, నాగరాజు పాల్గొన్నారు.



## టిడిపికి మద్దతు తెలిపిన రజక సంఘం నాయకులు

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం నందు ఆచారమ్మ కొట్టాల కథల వీధి రజక సంఘ నాయకులు మున్సిపల్ ఎక్స్ చైర్మన్ అపర్ణ భర్త కోడెల చంద్ర అలియాస్ పాల చంద్రతో మర్యాద పూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీకి మద్దతిస్తామని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాము ఎంపీ అభ్యర్థి అయిన అంబికా లక్ష్మీనారాయణకి రెండు ఓట్లు వేసి ఆ ఖండమైన మెజార్టీతో గెలిపిస్తామని రజక సంఘ నాయకులు మాట ఇచ్చారు.



# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

**–ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో అమిలినేని**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం పదమటి కోడిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో పాటు ఎద్దుల బండి మీద ఎక్కించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి మన ప్రాంతంలో అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు.. మన నియోజకవర్గంలో గతంలో ప్రభుత్వం పరిశ్రమల కోసం భూమి తీసుకున్నారు.. అక్కడ కొంత వరకు విద్యుత్, నీళ్లు, రోడ్లతో పాటు మౌలిక వసతులు కల్పిస్తే వంద శాతం పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఇక్కడే మంచి ఉద్యోగం, ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. . అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, బ్రహ్మసముద్రం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



**అభివృద్ధికి నోచుకోక ఐదేళ్లు అవుతోంది**

శాంతినగర్, పొబ్బర్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, బ్రహ్మసముద్రం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్థులను గెలిపించుకోవాలి

**– వైసిపి నాయకులు**

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సీనియర్ నాయకులు ఎన్ సుధాకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ గాదిలింగేశ్వర బాబు ( చిన్నబాబు ), మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భీమలింగప్ప, గ్రామం ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశమై వారికి దశ దిశ నిర్దేశం చేస్తూ రానున్న 10 రోజులు ఎంతో కీలకమైనవని ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ప్రతి ఇంటి ఇంటికి మన జెండా అజెండా తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరితోనూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసే విధంగా బాధ్యత తీసుకోవాలని రెండు ఓట్లు ఉంటాయి, ఒకటి ఎమ్మెల్యేకి, మరొకటి ఎంపీకి రెండు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోహన్, బీసీ సెల్ మండల కన్వీనర్ జయన్న, పోలింగ్ బూత్ కన్వీనర్ రాము, కసాపురం గ్రామ సర్పంచ్ మరియు ఎంపిటీసీ సభ్యులు, మరియు ఆ గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**కార్మికులు, శ్రామికులు**

## దేశానికి వెన్నెముక లాంటివారు

**– సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కార్మికులు శమటోర్చి పనిచేయడం వల్లనే దేశం ముందుకు సాగుతుందని దేశానికి శ్రామికులు కూడా వెన్నెముక లాంటివారని సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు అన్నారు. కనేకల్ మండల కేంద్రం సిఐటియు ఆటో స్టాండ్ వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి సమాజంలో కార్మికుల శ్రమ ఎంతో ఉందని గత నేటి ప్రభుత్వాలు శ్రామికుల కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కార్మికుల శ్రమను గుర్తించి వారికి ఉద్రేగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుబ్ బాలాజీ సిఐటియు సభ్యులు పాల్గొన్నారు

## పాము కాటుకు గురైన మహిళ మృతి

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మురడి గ్రామానికి చెందిన కవితమ్మ(35) భర్త, కుమారులతో పాటు ఇంటి ఆరు బయట పడుకొని ఉండగా, గత నెల 29వ తేదిన తెల్లవారుజామున 4 గంటల సమయంలో పాము కాటుకు గురికావడంతో వెంటనే చుట్టుపక్కల వారు గమనించి ఆమెను హుటాహుటిన బళ్లారి విమ్స్ హాస్పిటల్కు తరలించడంతో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందగా కవితమ్మ భర్త దాసప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. ముగ్గురు కొడుకులు సంతానం కలరని వివరాలు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.



## మెరిట్ విద్యార్థినికి

## ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అండ

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** చదువులో బాగా రానిస్తుంది, పోషించేందుకు కన్న తల్లీ దండ్రులు లేరు, కానీ చదువాలన్న పట్టుదల ఉంది. ప్రోత్సాహం కరువైంది. మెరిట్ విద్యార్థినీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకొని చైర్మన్ బద్దే నాయక్ దృష్టికి వచ్చింది. స్పదించిన బద్దే నాయక్ చేయూత అందించారు. వివరాల్లోకి వెళ్తే... బ్రహ్మసముద్రం మండలంలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన మెరిట్ విద్యార్థిని మెడికల్ కోర్స్ కు సంబంధించిన కోచింగ్ హైదరాబాద్‌లో తీసుకోవాలనుకున్నది ఆర్థిక స్థోమత లేక ఇంటివద్దనే ఉంది. ఓ ఉపాధ్యాయుడి ద్వారా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా అవసరమైన రూ.16,000ల చెక్ అందించి, భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ ఛైర్మెన్ సురేష్, సభ్యులు లోకేష్,సాయినాథ్,మహలింగ ఉపాధ్యాయులు ఓబులేష్ పాల్గొన్నారు.



## ఎన్డీఏ అభ్యర్థి గుమ్మనూరు జయరాం విస్తృత ప్రచారం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయ రాం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు పట్టణం 1, 2వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం వార్డులలో తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం వల్ల రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కాబట్టి ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంను, ఎంపీగా అంబిక లక్ష్మీనారాయణను గెలిపించాలని వార్డు సభ్యులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అనంతపురం అసెంబ్లీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్ర శేఖర్ డిమాండ్ చేశారు. దగ్గుపాటి ప్రోత్సహం వల్లే అనంతపురం రూరల్ పంచాయతీలో వైసీపీ నేత నగేష్‌పై జయరాం నాయుడు, అతడి అనుచరులు హత్యకు యత్నించారని ఆరోపించారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాకే చంద్ర మాట్లాడారు. అనంతపురం నియోజకవర్గంలో రౌడీ షీటర్లను దగ్గర చేర్చుకుని ఎక్కడైతే తమ పార్టీ బలంగా ఉందో అక్కడి నేతలను తుదముట్టించాలని దగ్గుపాటి ప్రసాద్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కొత్త సంస్కృతిని దగ్గుపాటి తీసుకొచ్చారని అన్నారు. ఇందులో భాగంగానే వైసీపీ నేత గుజ్జల నగేష్‌పై జయరాం నాయుడు, అతడి అనుచరులు దాడి చేశారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఎవరూ రూరల్ పంచాయతీలో ఉండకూడదన్న లక్ష్యంతో జయరాం నాయుడు ఉన్నాడని, తాను ఏ పార్టీలోకి వెళితే అందరూ అదే పార్టీలోకి చేరాలన్న ఆలోచనతో ఉన్నాడన్నారు. ఇలాంటి వ్యక్తిని ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ పై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం ప్రజలు ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలన్నారు. హత్యాయత్నం ఘటనపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వైసీపీ నేతలు పెన్నోబులేసు, రిజ్వాన్, కమల్, గుజ్జల శివయ్య, గోగుల పుల్లయ్య, తిక్కయ్య, గఫార్, అంజి, ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

## ఇదేనా అభివృద్ధి- గుమ్మనూరు ఈశ్వర్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** వైసీపీ పాలనలో సీసీరోడ్డు, డ్రైనేజీలు నిర్మించామని గొప్పలు చెప్పడం సరికాదని, ఇదేనా అభివృద్ధి అంటూ గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పామిడి మండలంలోని పామిడి కొత్తపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు, టీడీపీ అందజేసే సంక్షేమ పథకాలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ చౌదరి, లక్ష్మికాంతమ్మ, బొల్లు శ్రీనివాసరెడ్డి, సంజీవకుమార్, ఆర్ ఆర్ రమేష్, రామకృష్ణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు.

## చంద్రబాబుకు సీఎం కుర్చీపై వ్యామోహమే తప్ప మంచి చేయాలన్న ఆలోచన లేదు..

### - ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : చంద్రబాబుకు అధికారం ఉంటేచాలని ప్రజలు బాగోగులు ఏనాడు పట్టించుకోలేదని, 14 సంవత్సరాలు సీఎంగా ఉండి ఆయన చేసింది శూన్యమందు కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బుల్ అహ్మద్ విమర్శిం చారు. బుధవారం కదిరి బ్రాహ్మణపల్లి పంచాయతీలో సర్పం చ్ ఇర్షాద్, ఎంపిటిసి మధుకర్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి సభ్యుల మధ్య ఐక్యత కొరబడిందని చెప్ప డానికి టిడిపి, జనసేన నాయకులు నిన్న విడు దల చేసిన మేనిఫెస్టోనే నిదర్శనంగా చెప్ప వచ్చున్నారు. కూటమి సభ్యుల మేనిఫెస్టోను అమలుపరచాలంటే దక్షిణాది రాష్ట్రాల బడ్జెట్ కూడా సరిపో దని విమర్శించారు. చంద్రబాబు సొంత మ్యానిఫెస్టో హామీలకు బిజెపి బాధ్యత వహిం చదని తేలిపోయిందని ఆరోపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే జగనన్న ను మరోసారి ముఖ్యమంత్రిని చేయ డానికి రాష్ట్ర ప్రజలం తా సిద్ధంగా ఉన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి భూక్య రాధాకృష్ణ నాయక్, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధు సూదనారెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, రూరల్ మండలం సర్పంచులు, ఎంపీ టీసీలు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గెలిపించుకోండి.. గుర్తుంచుకుంటాం

మొదటి పేజీ తరువాయి

వైయస్ జగన్, అనంత బలిజనేతగా గుర్తింపు ఉన్న డాక్టర్ కే. మునిరత్నంను కోరారు. అందుకు మునిరత్నం స్పందిస్తూ తన శక్తి వంచన లేకుండా వైసిపి పార్టీ గెలుపుకు కృషి చేస్తానని, తమ పార్లమెంటు పరిధిలోని అభ్యర్థులందరి ప్రచారంలోనూ పాల్గొని, జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్న విషయాన్ని బలిజ కులస్తుల్లోనూ, కలిసివచ్చే తమ అభిమానులందరిలోను చైతన్యం తీసుకువచ్చి వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తానని ముఖ్యమంత్రి జగన్ కు స్పష్టంగా తెలియజేశారు.

# కూటమి మేనిఫెస్టోను నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరు

### - వైసిపి నాయకులు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి, జనసేన, బిజెపి కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ,గిరిజమ్మ, ఆహుడా చైర్మన్ మాహలక్ష్మి శ్రీనివాస్, ఎడిసిసి చైర్ పర్సన్ ఎం లికిత, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఆచరణకు సాధ్యం కానీ హామీలను గుప్పించి ప్రజలను నయ వంచన చేయడానికి టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. గతంలో కూడా ఇలాగే చంద్రబాబు 2014లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా చెత్తబుట్టలో పడేశారని, అందుకే 2019 ఎన్నికల్లో టిడిపికి తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని 99 శాతం అమలు చేశారని, మరలా ఇప్పుడు 2024 ఎన్నికల్లో కూడా అమలు చేసేందుకు వీలయ్యే హామీలనే ప్రకటించి ప్రజలను పేదరికం నుంచి విముక్తి కల్పించడమే ధ్యేయంగా మేనిఫెస్టోని రూపొందించారని వారు తెలిపారు. కూటమి మోసపూరిత మేనిఫెస్టోని ప్రజలు నమ్మవద్దని, అభివృద్ధి సంక్షేమం కావాలంటే వైసీపీని గెలిపించుకొని మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పార్థసారథికి వెన్నుపోటు పొడిచి టికెట్టు దక్కించుకున్న సవితమ్మ

### - 420 చీటింగ్ కేసుల సంగతేంటి? - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉషశ్రీ చరణ్



గోరంట్ల, మేజర్ న్యూస్ : పార్థసారథిని మామ అంటూనే వెన్ను పోటు పొడిచి ఎమ్మెల్యే టికెట్ కొట్టి వేసిన ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉష శ్రీ చరణ్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం గోరంట్ల పట్టణంలోని స్థానిక సర్పంచ్ సరోజ నాగేనాయక్ నివాసంలో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ బాగోతన్ని బట్టబయలు చేశారు. ముఖ్యంగా సవితమ్మ ఎన్నికల అఫిడవిట్ లో పొందుపరిచిన కేసుల విషయాన్ని ప్రస్తావించారు. 420 కేసులు చీటింగ్ అక్రమ రవాణా కుటుంబ సభ్యులను వేధింపుల కేసులు సంగతేంటని వైకాపా అభ్యర్థి ఉష శ్రీ చరణ్ ప్రశ్నించారు. నీ చరిత్ర అంత అవినీతి మాయం సవిత అలాంటిది నువ్వు నీ పేటియం బ్యాచ్ ద్వారా. నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నావ్ అంటూ మంత్రి ఉష శ్రీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తీరుపై నిప్పులు చేరిగారు. మాట్లాడితే లోకల్, నాల్ లోకల్ అంటున్నారు అసలు నువ్వు లీగల్ గా ఉన్నవా అంటూ సవితమ్మను ఉష శ్రీ నిలదీశారు. ఎప్పుడు వచ్చారు అనేది కాదు ముఖ్యం బుల్లెట్ దిగిందా లేదా అనేదే ముఖ్యం అంటూ ఉష శ్రీ చరణ్ సినిమా డైలాగ్స్ పేల్చారు. అలాగే వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో పెనుగొండ నియోజకవర్గంలో దాదాపుగా 2 లక్షల 60 వేల మందికి జగన్నన్నా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ఆర్ పార్టీకే దక్కుతుందని మంత్రి ఉష శ్రీ చరణ్ తెలియజేశారు. ప్రజలు కూడా అన్ని గమనించి రాబోయే ఎన్నికల్లో అవినీతి అక్రమాలకు పాల్పడి అక్రమ కేసుల్లో ఇరుకున్న సవితమ్మ కు ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పాలని ఉష శ్రీ చరణ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రి సమక్షంలో నాగేనాయక్ అధికారికంగా వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు ఆయన వర్గీయులు పలువురు వైకాపాలో చేరిక రాష్ట్ర మంత్రి పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్ రెడ్డి సమక్షంలో పలువురు వైఎస్ఆర్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వాళ్లకు మంత్రి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వైకాపాలో చేరిన వారు బిజెపి మైనార్టీ నాయకుడు నజూరుల్లా ఖాన్, బోయ లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, గంగాధర్, కుల శేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మదన్ మోహన్ రెడ్డి ఇంకా పలువురు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరోజ నాగేనాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, ప్రభాకర్ స్వామి, ఆది, వడ్డే అంజినప్ప, ఎంపిటిసి సభ్యులు వడ్డే సోము శేఖర్, గుమ్మయ్యగారిపల్లి కొమ్మూరు మల్లికార్జున రెడ్డి, పాలసముద్రం ఫక్రొద్దీన్ సబ్, మేదర్ శంకర్, సచివాలయాల కన్వీనర్ సమర (కసిరెడ్డి నరసింహారెడ్డి) పోతుల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో విద్యుత్ బకాయి గుదిబండ.!

### - విద్యుత్ బిల్లులు చెల్లించని వైనం - పట్టించుకోని ఉన్నతాధికారులు - గతంలో హెచ్చరించినా అదే దుస్థితి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విద్యుత్ బకాయిల గుదిబండగా మారింది. ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ విభాగాలు ఇతర భాగస్వామ్యం నేపథ్యంలో కొనసాగుతున్న వైనం కొనసాగుతోంది. వాటికి సంబంధించి విద్యుత్ బకాయిలు లక్షలకు లక్షలు గుదిబండగా మారిపోయాయి. గతంలో సూర్య కథనాన్ని ప్రచురించిన అధికారులలో మాత్రం మార్పు రాలేదు. వారు తమ నిర్లక్ష్యాన్ని అలాగే కొనసాగిస్తూ ఆసుపత్రిని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఎంఆర్ ఐ స్కాన్, సిటీ స్కాన్, డైట్ విభాగాలలో విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి. గతంలో ఎం.ఆర్ ఐ, సీటీ స్కాన్లకు సంబంధించి 70 లక్షల మేర అప్పు ఉందని వాటికి సంబంధించి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లు యదేచ్ఛగా తమ కేంద్రాలను నిర్వహించుకుంటున్నారని సూర్య కథనాన్ని ప్రచురించింది. దీంతో అప్రమత్తమైన సంబంధిత కాంట్రాక్టర్లు ఆసుపత్రి పరిధిలో ఉన్నతాధికారి కనుసన్నలలో కొంతమేర డబ్బులు చెల్లించి తిరిగి వాటిని చెల్లిస్తామని లోపాయికారి ఒప్పందాన్ని చేసుకున్నారు. దీనికి ఆయన వత్తాసు పలికి సదరు కాంట్రాక్టర్కు పూర్తి భరోసాను కల్పించారు. ఇందులో భాగంగా ఆయనకు కొంతమేర డబ్బు కూడా ముట్ట చెప్పినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పుడు కేవలం బకాయి ఉన్న వాటిలో ఐదు నుంచి పది శాతం వరకు మాత్రమే ఆయన బకాయి డబ్బులను చెల్లించారని తెలిసింది. మిగతా బిల్లులకు సంబంధించి దాదాపు 5 నెలలు గడిచిన ఇప్పటివరకు చిల్లిగవ్వ కూడా చెల్లించకుండా సదరు కాంట్రాక్టర్ యదేచ్ఛగా తన కేంద్రాన్ని నడుపుకుంటున్నాడు. అదేవిధంగా వీటిలో ఉన్నతాధికారుల ప్రమేయం ఉండడంతో వారి వ్యవహారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి వేచి చూస్తూ ఆసుపత్రి విద్యుత్ బిల్లు మాత్రం కోటి 70 లక్షలకు పైగా ఉందని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఇలా సదరు కాంట్రాక్టర్లు తమ బిల్లులను చెల్లించకుండా విద్యుత్ను వినియోగించుకుంటూ తమ కార్యక్రమాన్ని కొనసాగించుకుంటున్నారు. వీటికి సంబంధించి లెక్కలు తేల్చాల్సిన అధికారులు అవినీతి మరకలతో వారికి వత్తాసు పలుకుతూ కాలాన్ని నెట్టేస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటికి సంబంధించి అధికార యంత్రాంగం ఇప్పటికైనా చర్యలు తీసుకొని ఆసుపత్రిలో ఉన్న బకాయిల గుదిబండకు చరమగీతం పాడాలని కోరుతున్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

### - సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి సి.జాఫర్



అనంతపురం మేజర్ న్యూస్: గత 40 సంవత్సరాలుగా ప్రజల సమస్యలపై పోరాడుతూ క్రింది స్థాయి కార్యకర్త నుంచి జిల్లా కార్యదర్శిగా సి. జాఫర్ పనిచేస్తూ ప్రస్తుతం ఇండియా కూటమి ఆధ్వర్యంలో సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థిగా సి జాఫర్ పోటీలో నిలబడడంతో పలు కాలనీలో ఉన్న కార్మికులు మీకు మద్దతుగా మేమున్నామంటూ ప్రచారంలో పాల్గొన్నారు. బుధవారం ఎర్రన్నాల కొట్టాల, నగరంలో పలుచోట్ల ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. మే డే సందర్భంగా పలు కాలనీలో ఉన్న కార్మికులతో మాట్లాడుతూ... కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మా ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా సిపిఐ అనంత అభ్యర్థి కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వి. మల్లికార్జున హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పలు ప్రాంతాల్లో ఉన్న నీటి సమస్యలు, డ్రైనేజీ తదితర అంశాలపై ఓటర్ల ద్వారా అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా పనిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సంతోష్ కుమార్, అల్లిపీరా మైనారిటీ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్, చంద భాష, సిపిఐ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతను ఆదుకుంటా : సత్యకుమార్ యాదవ్



ధర్మవరం మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసి అన్నదాతలను అన్ని విధాల ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటానని ధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం రూరల్ లో ఉదయం ఓబులనాయుని పల్లితో మొదలై ప్రతి గుండెను తడుతూ, ప్రతి సమస్యను వింటూ దర్శిమల,నడిమిగడ్డపల్లి,బిల్వంపల్లి, నేలకోట తండా, నేలకోట, బుద్ధారెడ్డిపల్లి, ఏలుకుంట్ల,తనకంటి వారి పల్లెల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన చెప్పారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి గ్రామానికి మెరుగైన మూలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని, అన్నదాతలకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన బిజెపి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మద్దిలేటి, మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, మహేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## జన రంజక పాలన జగనన్నకే సాధ్యం..

### - వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్

తనకల్లు, మేజర్ న్యూస్ :పేద కుటుంబాల వారి ని లక్షాధికారుల ను చేయాలన్న గొప్ప సంకల్పముతో నవ రత్న పథకాలను తీసు కొచ్చిన జగనన్న జ నరంజిక పాలన ద్వారా మంచి ముఖ్య మంత్రిగా గుర్తింపు తెచ్చుకొని గత ఎన్ని కల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి పేదల పక్షపాతిగా ముద్ర వేసుకున్నారని కదిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. బుధ వారం చీకటిమానిపల్లి గ్రామపంచాయతీ లోని పెద్ద ఎద్దులవారిపల్లి, పడమటివారిపల్లి, రెడ్డివారిపల్లి, కురవ తాతన్న గారి పల్లి, ఇందుకూరు వాండ్ల పల్లి, గ్రామాలలో ఎన్ని కల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముం దుగా చీకటి మానిపల్లి గ్రామంలో మాజీ మండల కన్వీనర్ మాజీ సర్పంచ్ బైకు భాస్కర్ రెడ్డి ఆధ్వ ర్యంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పూలమాల డప్పులతో ఘన స్వాగతం పలి కారు. అనంతరం గ్రామాలలో ప్రతి ఇంటి కి తిరుగుతూ ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈనెల 13న జరుగు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల న్నారు. ఎంపీ అభ్యర్థి శాంతమ్మను ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ల ఫ్యాన్ గుర్తు కు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఇస్మాయిల్ సాదత్ అలీ ఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివా సులు నాయుడు, నాగభూషణ్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, కొం డా మల్లికార్జున, సంజీవ రెడ్డి అశోక్ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, అబ్రోజ్, క లాం, రెడ్డి పీరా, ముస్తఫా, శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చంద్రబాబు.. కరువు కవల పిల్లలు : ఎమ్మెల్యే దుద్దుకుంట

**అమడగూరు, మేజర్ న్యూస్ :** చంద్రబాబు, కరువు.. కవల పిల్లలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపం ఆవరణంలో బహిరంగ సభ నిర్వహించారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీల నుంచి ఐదువేల మంది పైన ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం పార్ల మెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, నల్లమడ మాజీ ఎమ్మెల్యే నాగ రాజు రెడ్డి, డి.ఎస్.పి వేణుగోపాల్, వైఎస్ ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తల హరి ప్రసాద్ లు హాజర య్యారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్ర చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న సమ యంలో రాష్ట్రంలో ఎప్పుడు ప్రజలు కరువుతో తల డిల్లే వారిని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. ఇకపోతే మూగ జీవాల సైతం కరువు రక్కసితో తాగునీరు, పశుగ్రాసం లేక మూగ జీవాల కబేలాలకు తరలించిన ఆకలి కేకలు అప్పట్లో చవి చూసామన్నారు. జగనన్న ముఖ్యమంత్రి పదో చేపట్టగానే రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడ్డాయని దాంతో పాడిపంటలు పండి రైతులు సుఖ సంతోషాలతో జీవిస్తు న్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు అబద్ధపు హామీలతో మహిళా సంఘాల అక్క చెల్లెమ్మలకు పూర్తిగా డ్వాక్రా సంఘా ల రుణాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి అక్కా చెల్లెమ్మలను పూర్తిగా మోసం చేసి న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అలాగే దేశానికి అన్నం పెట్టి రైతన్నలకు కూడా రైతు రుణమాఫీ చేస్తానని రైతులను కూడా దగా చేసి రైతులను మోసం చేయడంలో చంద్ర బాబు దిట్ట అన్నారు. వచ్చే



ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే పుట్టపర్తి శాసనస భ్యులుగా మీ బిడ్డ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ని, హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయ శాంతమ్మను అఖండ మెజారిటీ గెలిపించాలని ఎమ్మె ల్యే ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో మాజీ జెడ్పి టిసి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి కవితమ్మ, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరేం దర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సిపిలోకి భారీగా చేరికలు మండలంలోని 10 గ్రామ పంచాయతీల నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు దాదాపు 300 కుటుం బాలు ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి కండవాల వేసి ఆహ్వానించారు.

## ధర్మం పక్కన ఉంటారా.. అధర్మం పక్కన ఉంటారా?

### - వైసీపీ నాయకులు తేల్చుకోవాలి - ఎమ్మెల్యే సోదరులతో మీకు నష్టం తప్పదు

### - మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు - టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు ధర్మం పక్కన ఉంటారా.. అధర్మం పక్కన ఉంటారో తేల్చుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. అనంతపురం రూరల్ మండలం, పాములాయి గ్రామానికి చెందిన 13 కుటుంబాల నుంచి 45మంది అనంతపురం క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో చేరారు. అలాగే తాటిచెర్ల గ్రామం నుంచి వైకాపా వైస్ సర్పంచ్ మల్లికార్జున గారితో పాటు ముగ్గురు, చెన్నేకొత్తపల్లి మండలం, యర్రోనిపల్లి గ్రామం నుంచి ఇద్దరు, ఆత్మకూరు మండలం, వడ్డుపల్లి నుంచి ఒక్కరు పార్టీలో చేరారు. పరిటాల సిద్దార్థ సమక్షంలో కనగానపల్లి మండలం, బాలేపాళ్యం గ్రామం నుంచి 8మంది, అనంతపురం రూరల్ మండలం, ధర్మభిక్షం కాలనీ నుంచి 10మంది పార్టీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల



సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు వలన వైసీపీ నాయకులకు ఏం జరిగిందో ఆలోచించుకోవాలన్నారు. ఇంకా వారి వెంట ఉంటే మీకు నష్టం తప్పదన్నారు. మీకు ఎవరు న్యాయం చేస్తారో, మీ గ్రామాలను ఎవరు అభివృద్ధి చేస్తారో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో భవిష్యత్ లో వైసీపీ అనే పార్టీ ఉండేదని చెప్పుకునే రోజులు వస్తాయన్నారు.

## టిడిపితోనే మహిళా సాధికారత సాధ్యం..

### - ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ - గ్రామాలలో విస్తృత ప్రచారం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పాలన లోని మహిళా అభివృద్ధికి సాధి కా రతకు బాటలు పడ్డా యని టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. బుధ వారం మండల పరిధి లోని చిన్న రామన్న గారి పల్లి గ్రామ పంచాయతీలోని తోట్లి వారి పల్లి, గోపిరెడ్డి పల్లి, సిఆర్ పల్లి, కొట్టు వారిపల్లి గ్రామాలతో పాటు ఈ తోడు గ్రామంలోని రాక్కుం టపల్లి, ఈ తోడు ఉప్పువాండ్లపల్లి, చిన్న చెరువుపల్లి గ్రామా లలో ప్రతి ఇంటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేసేందుకు నాడు ఎన్టీఆర్ తరువాత చంద్రబాబు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. నేడు జగన్మోహన్ రెడ్డి పాల నలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యా, అఘాయిత్యా లకు అంతులేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు స్త్రీని ఆబలగా చూసే వారు వారిని వంటిం టికే పరిమితం చేసే వారని అన్నారు. స్త్రీల గౌరవము, ధైర్యము హక్కులు ఇచ్చి మహి ళలను సాధికారకంగా సమాజంలో తీసుకొ చ్చిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ 1986లో ఎన్టీఆర్ స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించి చరిత్ర సృష్టించారు. చంద్రబాబు మహిళలకు డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి 1997లో బాలికల శిశు సంరక్షణ పథకం ద్వారా ఆడపిల్లలు పుడితే ఆ పిల్ల పేరున 5000 రూపాయలు



బ్యాక్ అకౌంట్లో వేసి వారి అభివృద్ధికి నాంది పలికారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి, ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కి మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల్ కన్వీనర్ శంకర్ నాయుడు, సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకట్ నారాయణ, గంగాధర, తోట సరోజమ్మ, కావిడి ప్రవీణ్ కుమార్, మిస్త్రీ క్రిస్టప్ప, శ్రీరాములు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి

**-జగనన్న సంక్షేమ ప్రభుత్వంను మళ్ళీ కొనసాగించుకుందాం**

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో ఎన్నికల ప్రచారంను ఏడవ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్ ఆధ్వర్యంలో ఏడవ వార్డు నందు భారీ జన సందోహం మధ్య ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉష శ్రీ చరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెను మునిసిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్ గజమాలతో అభినందించారు. అనంతరం ఇంటింట ప్రచార కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉంటేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఉండాలంటే మళ్ళీ సీఎం జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని స్వయానా ఆమె అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇచ్చిన హామీలను టిడిపి నెరవేర్చకుండా మరల ఇప్పుడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. పేదలకు పెత్తందారులకు జరుగుతున్న యుద్ధమని యుద్ధంలో జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా కౌన్సిలర్ తయుబ్ ఆధ్వర్యంలో నాలుగో వార్డ్ నందు ఇంటి ప్రచార



కార్యక్రమంలో నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అభ్యర్థి ఫ్యాన్ గుర్తు ఓటు వేసి వేయించి గెలిపించాలని వైసీపీ వారి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సునీల్ కుమార్, పట్టణ కన్వీనర్ నరసింహులు, జయశంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాబు, సద్దాం, తయుబ్, రఘునాథరెడ్డి, యువ నాయకుడు జాఫర్, శ్రీరాములు, యాసిన్, ఫరీద్, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటియుసి పవర్‌లూమ్స్ కార్మికుల ఆధ్వర్యంలో మే డే



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బుధవారం కార్మిక దినోత్సవ సందర్భంగా గోరంట్ల మండల కేంద్రంలో ఏఐటియూ సి పవర్లూమ్స్ కార్మికుల ఆధ్వర్యంలో 138వ మేడే కార్యక్రమాన్ని జెండా ఎగురవేసి విజయవంతం చేయడం జరిగింది. 1886సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8గంటల పని దినముల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిన రోజు దీన్నే మేడే అంటారు. 138వ సంవత్సరాలుగా సాధించుకున్న హక్కులు కనుమరుగయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర బోర్డుతా ఉందని కార్మికుల హక్కుల కాలరాస్తున్నటువంటి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులంతా ఐక్యంగా కార్మికుల యొక్క సమస్యలు కూడా పోరాటం చేయాలని చెప్పి కార్మికుల ఏ సమస్యకైనా ప్రభుత్వంతో పోరాటం చేసి మీ యొక్క హక్కులను సాధించుకోవాలని ఈ ఎన్నికల కాలంలో మేడేని పెద్ద ఎత్తున నిర్వహించాలని ప్రపంచవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోరంట్ల లోకూడా జెండాను ఆవిష్కరించి పవర్ లుమ్ కార్మికులు జయప్రదం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సభ్యులు సుధాకర్, రామకృష్ణ, సురేష్ బాబు, జిమనోహం, శంకర, వెంకటేష్, వి బాబు, కె శ్రీనివాసులు, మేస్త్రి సేన సుకన్య, ఈశ్వర, రామచంద్ర, శివ శంకర, రాజు, భాషా, రఫీ, పి లోకేష్, బి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్
# పథకాలతో పేదల అభివృద్ధి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలతో సూపర్ సిక్స్ పథకాలు పేదల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని సూపర్ సిక్స్ బతకాలతో పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టామని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మునయ్య గారి పంచాయతీ గ్రామాలలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రస్తుత ప్రభుత్వంలో పేదలు మరింత పేదలు అయ్యారని పేదల అభ్యున్నతికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇంటింటి ప్రచారంలో తెలుగుదేశం పార్టీ అందించబోయే పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఓటర్లు కూడా తమ పార్టీ వైపు మొగ్గు చెబుతున్నారని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని గ్రామస్థాయి నుండి అభివృద్ధి చేసుకోవడంలో తాము ముందంటామని తాము ఉందంటామని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేసి అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో దేశం నాయకులు భాను కీర్తి, డి బి ఆంజనేయులు, శరత్ చంద్రారెడ్డి, సంజీవరెడ్డి, హరికృష్ణ యాదవ్, సంజీవరెడ్డి, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ అస్వర్తప్ప, వడ్డే లక్ష్మన్న, రామకృష్ణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం
# అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**-టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు**

**-హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేసి దుర్గం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎంచుకొని మీ కుటుంబ సభ్యుడిగా మీ ముందుకు వచ్చానని అందరూ ఆశీర్వదించి ఆదరించాలని కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి అమిలి నేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండలం ఎరుడికిరా పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అమిలి నేని సురేంద్రబాబు తో పాటు హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి హాజరై ప్రచార కార్యక్రమాలను చేపట్టారు హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన తెలుగుదేశం మేనిఫెస్టో లో పొందుపరిచిన అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పార్టీ శ్రేణులకు బి.కె పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు విశేషంగా ప్రచార కార్యక్రమంలో సందడి చేస్తూ పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక



**ధర్మవరం మేజర్ న్యూస్..** మండలంలోని గోట్లూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పరిటాల శ్రీరామ్ వారికి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధార%శీ%గా ఆహ్వానించారు ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పార్టీలకు చేరిన వారికి సమస్త స్థానం ఇచ్చే గౌరవిస్తామని ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి భాజపా అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గారి కమలం గుర్తుకు హిందూపురం పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్న బీకే పార్థసారధి గారి సైకిల్ గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోట్లూరు శ్రీనివాసులు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సిపి అభ్యర్థి ఉషశ్రీచరణ్‌ను గెలిపించండి

**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ను గెలిపించాలని మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలంలోని బూచర్ల, గౌరాజుపల్లి రొద్దకమ్మపల్లి, గ్రామాలలో ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్ ను హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మరొకసారి ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మయ్య, కలిపి శ్రీనివాసులు, బి నారాయణ రెడ్డి, సి నారాయణ రెడ్డి, మారుతీ రెడ్డి, అక్కులప్ప, ఎన్ నారాయణరెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సోమిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన 52 కుటుంబాలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల కేంద్రం నుండి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిమ్మల యువ శేఖర్ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో వైసీపీ పార్టీ విడి తెలుగుదేశం పార్టీలోకి చేరగా వారందరికీ కండువా కప్పి పార్టీ లోకి సవితమ్మ ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు నాగిరెడ్డిపల్లి నారాయణస్వామి, గోరంట్ల చెరువు ప్రెసిడెంట్ వరలక్ష్మి (మాజీఎంపీటిసి) రిజ్వాన్ ఉషా, నారాయణ స్వామి, గోపాల నాయక్ నాగేంద్ర, లక్ష్మీ నారాయణ, శ్రీకాంత్, బాబ్ జాన్,కేశవ, రాజా శేఖర్, మనోజ్, అశోక్ కుమార్, శ్రీనివాసులు జగదీష్, నాగరాజు, బాలు, మంజునాథ్, వేణు, శివ, వెంకప్ప, నాగరాజు, శంకర, నారాయణ, బాబు, మహాలక్ష్మీ, మాధవి, పూజ, రమనన్న, నాగలక్ష్మి, భాను, రేష్మ, జబి, బాబా, రియాజ్, సుహెల్, అల్లు, అబ్దుల్లా, జిలాన్, చలపతి, తేజ తదితరులు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో వృషభ, చంద్ బాషా, కట్ట రామచంద్ర, కట్ట నారాయణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు

**-తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు**

**రామగిరి మేజర్ న్యూస్ :** టిడిపి జనసేన బిజెపి అధినేతలు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు ఉద్యోగులు నిరుద్యోగ యువతకు భరోసాను ఇచ్చేలా మేనిఫెస్టో ఉందని రామగిరి మండలం తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని ఎగువపల్లి లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలను గూర్చి వివరించారు. అందులోని ప్రధాన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు యువతకు 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు కావున రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని దాని కోసం మన అందరూ కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోరుగా హుషారుగా టీడీపి ఎన్నికల ప్రచారం



నల్లచెరువు, మేజర్ న్యూస్ :కదిరి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్కు మద్దతుగా మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధ వారం టీడిపి నాయ కులు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కర పత్రాలు అందిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రతి ఇంటా టీడీపి నాయకులుకు అపూర్వ ఆదరణ లభించింది. మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ అంజి నప్పలు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని ఆపద్ద హామీలతో అదలం ఎక్కిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, జరిగిన పాలనలో అభివృద్ధి ఎక్కడ జరిగింద న్నారు. రాబోవు ఎన్నికల్లో వైకాపా కు ఓటు రూపంలో తగిన బుద్ది చెప్పటానికి ప్రజలు సిద్దగా ఉన్నా రన్నారు. కార్యక్ర మంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థ్ నాయుడు, మాజీ జట్పిటీసి అబ్దుల్ ఖాదర్, వెంకట రమణ, రమేష్ నాయుడు, ఆనంద్, లక్ష్మి నారాయణ, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసీపీని గెలిపించాలి

### – మాజీ ఎమ్మెల్యే అత్తార్, పూల శ్రీనివాసులు రెడ్డి



తలుపుల, మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన ఏమిటో ఈ ఐదేళ్లలో చేసి చూపారని, ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ వైఎస్ఆర్సి పిని గెలిపించాలని.. ప్రతిపక్ష పార్టీలను గెలిపిస్తే పథకాలన్నీ నిలిపివే స్తారని మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా పేర్కొన్నారు. బుధ వారం మండలంలోని తూపల్లి, ఉబ్బర వాండ్లపల్లి గ్రామాలలో బుధవారం కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ కు మద్దతుగా ప్రచారం నిర్వహిం చారు. ఆయా గ్రామా లలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బిఎస్ మక్బుల్ అహ్మద్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. చంద్రబాబు నాయుడు మోసపూరిత మేనిఫెస్టో అధికా రంలోకి రావడానికి కుట్రలు చేస్తున్నారని ఆయన అబద్ధపు హామీలను నమ్మవద్దని ప్రజలకు మంచి చేసే నాయ కుడు జగన్మో హన్ రెడ్డి అని వైసిపిని గెలిపిస్తేనే సంక్షేమ పాలన సాధ్యమని ఈ విష యాలను ప్రజలంతా గమనించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జగదీశ్వర్ రెడ్డి, మండలంలోని వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలతో పింఛన్ల పంపిణీ : ఎంపీడీవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రతినెలా వివిధ వర్గా లకు చెందిన లబ్ధిదా రులకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను ఎన్నికల నిబంధనల మేరకు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పంపిణీ చేస్తున్నట్లు బుధవారం ఎంపీడీవో జిఎన్ఎస్ రెడ్డి తెలిపారు. గతం లో వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు వాలంటీర్ల ద్వారా పింఛన్లను నేరుగా అందించడం జరిగేదని, ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాల మేరకు కేవలం నడవలేని స్థితి లో ఉన్న వృద్ధులు, దీర్ఘ కాల వ్యాధిగ్రస్తులు, మంచానికే పరిమి తమైన వ్యాధిగ్రస్తు లకు, దివ్యాంగులకు నేరుగా పింఛన్ సొమ్ము అందిస్తున్నామన్నారు. మిగిలిన వారికి పింఛన్ సొమ్మునో వారి ఖాతాలలో జమ చేయడం జరుగు తుందన్నారు. పింఛన్ల పంపిణీలో ఎటువంటి అవకతవకలు, ఫిర్యాదులు లేకుండా పర్య వేక్షించడం జరుగుతుం దన్నారు. ఇందులో భాగంగా భూధ నాంపల్లి, మర్తాడు, దొరిగల్లు ఎంపీడీవో సచివాల యాలను పరిశీలించారు.

## ఘనంగా మేడే వేడుకలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో బుధ వారం సిపిఎం, సిఐ టియు, సిపిఐ ఆధ్వ ర్యంలో మేడే సంద ర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. సందర్భంగా నాయకులు మాట్లా డుతూ మేడే ద్వారా కార్మికులకు, స్వేచ్ఛ, స్వతంత్రం ఏర్పడిందని నాయకులు తెలిపారు. కార్మికులకు, పని గంటలు భారం మే డే తోనే పోరాడి సాధిం చుకున్నట్లు నాయ కులు తెలిపారు. ఇంత కుముందు సిఐటియు, సిపిఐ వేర్వేరుగా, ఆయా కార్మిక సంఘం నాయకులు జెండాను ఎగర వేశారు. ఈ కార్య క్రమంలో సిఐటియు నాయకులు శ్రీరా ములు, రమణ, పుల్ల య్యప్ప, బియ్యం గోడౌన్, కార్మికులు, సిపిఐ నాయకులు, ఆంజనేయులు, చలపతి, ఇతర కార్మికులు మహిళలు పాల్గొన్నారు.



# చంద్రబాబు బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దు

### – వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి



**కదిరి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మేనిఫెస్టో అంటూ టిడిపి విడు దల చేసిన మేనిఫెస్టో ఒక అబద్ధాల పుట్ట అని హిందూపురం పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి వజ్ర భాస్కర్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ చంద్రబాబు మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చాలంటే ఒక రాష్ట్రం బడ్జెట్ సరిపోదని నాలుగు రాష్ట్రాల బడ్జెట్ అవసరమవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. టిడిపి మేనిఫెస్టోను ఆ పార్టీ విధా నాలను కూటమిలోని బిజెపి కూడా నమ్మడం లేదని, అందుకే ఆ మేనిఫెస్టో తమకు సంబంధం లేనట్లు బిజెపి వ్యవహరిస్తోం దని ఆయన అన్నారు. వాలంటరీ వ్యవస్థపై చంద్రబాబు, పవన్ కళ్యాణలు చేసిన విష పూరిత ప్రచారాన్ని ప్రజలు మరిచిపోలే దన్నారు. వాలంటరీ వ్యవస్థను కొనసా గిస్తానని పదివేల జీతం ఇస్తానని చెప్పడం ఎంతవరకు నమ్మ దగిన హామీను ఆలోచించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే కేంద్రం నుంచి కరువు బృందాలు రైతు ఆత్మహత్యల పరిశీలన బృందాలు మాత్రమే రాష్ట్రానికి వస్తాయని జగన్ పాలనలో రైతు భరోసా కేంద్రాలను విద్యావ్యవస్థలోని విప్లవాత్మక మార్పులను ఆర్బికే కేంద్రాలను పరిశీలించేందుకు కేంద్ర బృం దాలే కాకుండా అంతర్జాతీయ స్థాయి లో బృందాలు వస్తున్నాయని ఆయన అన్నారు. భూ హక్కు చట్టం నీతి అయోగ్ సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దేశవ్యాప్తంగా కేంద్రమే అమలు చేయబోతున్నట్లు సాక్షాత్తు కేంద్ర పెద్దలే పదేపదే చెబుతున్న చంద్రబాబు మాత్రం వక్రభాష్యాలు చెబుతూ మోసం చేయాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబుకు రైతుల పట్ల అంత చిత్తశుద్ధి ఉంటే భూ హక్కు చట్టాన్ని అమలు చేయబోమని కేంద్ర ప్రభుత్వంతో హామీ ఇప్పించాలని వజ్రా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ లీగల్ సెల్ నాయకుడు వెంకట రామి రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సంపంగి గోవర్ధన్ పాల్గొన్నారు.

## ఘనంగా మే డే



తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మే డే ఉత్సవాలు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సిపిఐ ఏఐ టిసి కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహిం చారు. 8 గంటల పని విధానం కోసం ఎంతో మంది కార్మికులు అసు వులు బాసిన అనం తరం చట్టం రూపు దిద్దుకొందని ఆ రోజునే మేడే గా జరుపుకుం టున్నామని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి మన హక్కులను సాధించు కోవడంలో ప్రతి కార్మిక సోదరుడు ముందం జలో ఉండాలని పిలుపునిచ్చారు.కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన ఎర్రజెండాను సిపిఐ మండల కార్య దర్శి రెడ్డప్ప ఎగుర వేసిన అనంతరం కార్మికులకు పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నాయ కులు ఆనందు రవి శ్రీనివాసులు గౌస్ బాషా తో పాటు భవన నిర్మాణ కార్మికులు ఏఐ టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి 15 కుటుంబాలు చేరిక

కదిరి, మేజర్ న్యూస్ :మరో 12 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని , ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పార్టీలో చేరిన నాయకులకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. బుధవారం పట్టణం లోని ఎమ్మెల్యే పార్టీ కందికుంట నివాసంలో తనకల్లు మండలం బొంతలపల్లి పంచా యతీకి చెందిన వైసీపీ నాయకులు వైసీపీ ని వీడి కదిరి ఎన్డీయే కూటమి ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షం లో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన వారు వై. శశికు మార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,ఎస్.రాంరెడ్డి, పి.వెంకట మల్లిరెడ్డి, పి.లక్ష్మీ నారాయణ, కుమార వెంకటేష్, గానుగ చింతల మహే ష్, నగోళ్ల మరెప్ప, జి. కృష్ణారెడ్డి, ఎమ్. శ్రీని వాసులు, జి.తులసి, తదితరులకు పసుపు కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు మోపు రిశెట్టి చంద్రశేఖర్, రవీంద్రారెడ్డి ,నరసింహులు, నీలకంఠ రెడ్డి ,శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జెరిపిటి రవి, శీన, నారపరెడ్డి, రమణ, రాజునాయక్, మౌలా, తాజు ఖాన్, ఆనంద్, రాజశేఖర్, మహేష్, మౌలా ఖాన్, ఆర్షద్ ఖాన్, కృష్ణారెడ్డి,వై,ఎద్దుల కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

## పార్టీలోకి చేరికలు

నల్లమాడ మండలం బొగ్గులపల్లి, రామా పురం, చౌటకుంటపల్లి గ్రామాలలో టిడిపి యువ నేత పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి సమక్షంలో వైసీపీనివీడి పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో సుబ్బయ్య, పట్నం శివయ్య, రాజు, దేవమ్మ, బాబు, ఆంజనేయులు, మల్లికార్జున, ఉత్తప్ప యాదవ్, వెంకట రమణ, వెంకటేష్తో పాటు పలు కుటుంబాల వారు ఉన్నారు.



## అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై చేరికలు

### – ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీ పరిధిలోని బాసంవారిపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు బుధ వారం ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి సమ క్షంలో వైసీపీలోకి చేరారు. వైసీపీలోకి చేరిన వారు లక్ష్మీపతి, సుగుణమ్మ,రఘునాథ్ రెడ్డి, రాధమ్మ, ఓబులప్ప, సరోజన సరస్వతి, గంగులమ్మ, శ్రీనివాసులు, రామచం ద్రారెడ్డి, ఓబిరెడ్డి,చేన్న కృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి,ప్రకాష్, వెంకటప్ప తదితరులు శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. వారికి శ్రీధర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే కార్యక్రమం..



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం సంద ర్భంగా బుధవారం మండల కేంద్రమైన నల్లమాడ బస్టాండ్ కూడలిలో అంగన్వాడీల కార్యకర్తలు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గానే మండల వ్యాప్తం గా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ప్రపంచ కార్మికుల దినోత్సవం యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్ర మంలో ప్రాజెక్ట్ లీడర్ రంగమ్మ, మేరీ, సుజాత, గోవిందు, సిపిఐ నాయకులు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## టిడిపిని వీడి వైసీపీలోకి చేరిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇనగలూరు పంచా యతీ బోడెద్దుల వారి పల్లి కి చెందిన పలు కుటుంబాలు బుధ వారం ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి సమ క్షంలో టిడిపిని వీడి వైకాపాలో చేరారు. వీరికి ఆయన వైసిపి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వా నించారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు నచ్చి , తా ము పార్టీలో చేరుతు న్నట్లు పార్టీలో చేరిన వారు చెప్పారు. ఎమ్మె ల్యే వారికి అభినం దించి, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అధైర్య పడకండి అభయమి చ్చారు. తమ ప్రభు త్వంలో అందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తా మని మే 13న జరిగే ఎన్నికల్లో మీరు అంద రూ కలసికట్టుగా ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కన్వీనర్ రాజు నాయుడు, స్థానిక వైసీపీ నాయ కుడు, వెంకటేశ్వర్ రెడ్డి, అగ్రి బోర్డ్ చైర్మన్, లక్ష్మిరెడ్డి, రామచంద్ర, పార్టీలోకి చేరిన వారు ఉన్నారు.



# పారదర్శకంగా ఈవిఎంల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని అనుసరించి చేపట్టే కార్యక్రమాలనుముందస్తుగా రాజకీయ పార్టీలకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి అరుణ బాబు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఈవీఎంల 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పరిశీలించారు. రాప్తాడు, కదిరి, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ రామ్ చంద్ర తివారి, పోలీస్ అబ్జర్వర్ ఇమ్నా లెన్సా ,హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత కుమార్,




డిఆర్ఓ కొండయ్య, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూఎన్నికల కమీషన్ నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామన్నారు. జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్లు1571ఉన్నాయనితెలిపారు. మడకశిర నియోజకవర్గం లోని 241 పోలింగ్ కేంద్రాలు ఉండగా సియు లు 291, బియు 291, వివీ ఫ్యాట్స్ 348, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 253 పోలింగ్ కేంద్రాలు ఉండగా సియు లు 308, బియు 308, వివీ ఫ్యాట్స్ 361, పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 265 పోలింగ్ కేంద్రాలు ఉండగా సియు లు 323, బియు 323, వివీ ఫ్యాట్స్ 376, పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 241 పోలింగ్ కేంద్రాలు ఉండగా, సియు లు 292,బియు 292, వివీ ఫ్యాట్స్ 342, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఉండగా సియు లు 353,బియు లు 353, వివీ ఫ్యాట్స్ 407, కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 281పోలింగ్ కేంద్రాలు ఉండగా సియు లు,342 బియు లు342, వివి ఫ్యాట్స్ 396 ఉన్నాయన్నారు.కేంద్రాల వారీగా ఆన్ లైన్ ద్వారా ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియతో కేటాయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# దేశంలో పుట్టిన ప్రతిముస్లిం భారతీయుడే

- బీజేపీ నుండి ముస్లింలను వేరుచేయడం ప్రతిపక్షాలు పనిగా పెట్టుకున్నాయ్
- హిందూ ముస్లింలను ఎవరూ వేరుచేయలేరు - సయ్యద్ షెహనాజ్ హుస్సేన్
- బీజేపీలోనే ముస్లింలకుసరైన గౌరవం-సత్యకుమార్

ధర్మవరం మేజర్ న్యూస్: భారత దేశంలో పుట్టిన ప్రతిఒక్కరూ బారతీయులేనని కేంద్ర మాజీ మంత్రి సయ్యద్ సహనాజ్ హుస్సేన్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ముస్లింమైనార్టీలతో బుధవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బీకేపార్ధసారధి, ఉమ్మడికూటమి బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, టీడీపీ ధర్మవరం ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డిలు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా సయ్యద్ షాన్వాజ్ హుస్సేన్ మాట్లాడుతూ...బీజేపీ నుంచి ముస్లింలను వేరుచేయడానికి ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నా యన్నారు. బీజేపీ ఒక కులపార్టీ కాదని, అదేవిధంగా వంశపార్యం పార్టీ కాదని, పార్టీబలోపేతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కులమతాలకు అతీతంగా ప్రాధాన్యత ఇస్తుందన్నారు.తాను కూడా ముస్లీం మైనార్టీ వర్గానికి చెందిన వాడిని అని అయినా నేను కూడా బీజేపీలో కేంద్ర విమానాయన శాఖ మంత్రిగా పనిచేశానన్నారు.ముస్లీంలను బీజేపీ ఎక్కడా వేరుగా పరిగణించలేదన్నారు.. వెంకయ్యనాయుడు, సత్యకుమార్, కిషన్రెడ్డిలతో కలిసి 30 సంవత్సరాలు రాజకీయం చేశానని, సత్యకుమార్ చాలా మంచి వ్యక్తి అని కావున ముస్లీలందరూ ఆయనను ఆదరించి గెలిపిస్తే ధర్మవరం ఆంధ్రప్రదేశ్లోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతుం దన్నారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి బీకేపార్థసారధిని కూడా గెలిపించుకోవాలని ఆయన




సూచించారు. అనంతరం సత్యకుమార్యాయాదవ్ మాట్లాడుతూ.నరేంద్ర మోదీ హయాంలో ఎక్కడైనా ఏ ముస్లీంనైనా ఇబ్బందులుపెట్టిన దాఖలాలు లేవన్నారు. దేశంలో హిందూముస్లీంలందరూ ఐకమత్యంగా ఉన్నారన్నారు జగన్ స్వార్థం కోసం ముస్లీం లను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని విమర్శించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... ఇక్కడ ఇంతమంది ముస్లీంలు కలిశారంటే ధర్మవరంలో మార్పురాబోతుందని అర్థమవుతుందన్నారు. అనంతరం చిలకం మాట్లాడుతూ....ధర్మవరంలో శాంతి భద్రతలు గాడితప్పాయన్నారు. సత్యకుమార్ను గెలిపించుకుంటే ధర్మవరంలో శాంతిభద్రతలు నిలకడగాఉంటాయన్నారు. ధర్మవరంలోధర్మాన్ని కాపాడాలని ముస్లీంలను ఆయన కోరారు.సత్యకుమార్ కమలం గుర్తుకు, టీడీపీ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారదికి సైకిల్ గుర్తుకు ఓటువేయాలని కోరారు.

# 21వ డివిజన్లో టిడిపి విస్తృత ప్రచారం..

### - కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్కు భారీ గజమాలతో రమేష్ స్వాగతం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు తొండపునాటి రమేష్ ( మున్నా నగర్) ఆధ్వర్యంలో బుధవారం 21వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిం చారు. కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కు



క్రేన్ ద్వారా భారీ గజమాలతో రమేష్ స్వాగతం పలికారు. దాదాపు 2000 మందితో డివిజన్లో ర్యాలీ గా వెళ్లారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ.. సైకిల్ గుర్తుకు ఓటు వేసి దగ్గుపాటి వెంకట ప్రసాద్ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాకే లక్ష్మీనరసింహ, చెరుకు తోట పవన్, రుషి వర్ధన్, లచ్చి, జాంబవంతుడు, రాము, నాగేంద్ర, వినోద్, టిఎన్ ఎస్ఎఫ్ శివ, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి - గుమ్మనూరు జయరాం

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు పట్టణం 18, 19, 20వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం వార్డులలో తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం వల్ల రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కాబట్టి కచ్చితంగా అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంను మరియు ఎంపీగా అంబిక లక్ష్మీనారాయణను గెలిపించాలని వార్డు సభ్యులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, ఆయన తనయులు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్. పవన్ గౌడ్, యువనాయకుడు ఆర్. అనిల్ గౌడ్, గుంతకల్లు పట్టణ, మండల టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



# అనంత జిల్లా పర్యటనకు విచ్చేసిన శాసనమండలి మాజీ స్పీకర్ షరీఫ్..

### - మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన సీనియర్ నాయకులు లక్ష్మీపతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పర్యటనకు శాసనమండలి మాజీ స్పీకర్ షరీఫ్ విచ్చేశారు. బుధవారం ఆయన బస చేసిన హెూటల్లో జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, నగర కార్యదర్శి కాసిం, సంపత్, అక్కిరాజు సాగర్, భార్గవ్ తదితరులు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ముఖ్యమంత్రి పర్యటనపై సమావేశం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మండలలో ఎన్నికల ప్రచారంకు సంబందించిన కార్యక్రమాల గురించి అలాగే 4న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హిందూపూర్ పర్యటన గురించి ఎంపీపీ వియస్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రాజారెడ్డి సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ముద్దిపి లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, సదాశివారెడ్డి, మాజీ ఏడిసిసి డైరెక్టర్ శంకరప్ప, సింగిల్ విండో ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి, బాబేనాయక్, బాబు పాల్గొన్నారు.



# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**- ఐఎఫ్‌టియు నాయకులు**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆటో యూనియన్, ఉమామహేశ్వర నగర్, రామిరెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ ప్రాంతాలలో మేడే జెండాలను ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమాలలో ఐ ఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, ఓ పి డియర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, పి ఓ డబ్ల్యు నియోజవర్గం కార్యదర్శి ఆశాబీ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా 138వ అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవంను నిర్వహించుకుంటూ మేడే జెండాలను ఎగురవేయడం జరుగుతున్నదని, కార్మికులు పోరాడి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాలను రద్దుపరిచి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ చట్టాలు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉండడం వలన కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు.



కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం ద్వారానే చికాగో కార్మికులకు నిజమైన నివాళులు అర్పించిన వారమైతామని, పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కులను నిలబెట్టుకుంటారని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి హనుమంతు, రామాంజనేయులు, రఘునాథ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రాందాస్, జానయ్య, మబ్బూనీ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కార్మికులంతా ఏకమై తమ హక్కుల కోసం పోరాడి సాధించిన రోజునే మే 1వ తారీకు మేడే దినోత్సవంగా పరిగణించడం జరిగిందని వక్తులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11గంటలకు స్థానిక వాల్మీకి సర్కిల్ నందు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బాలస్వామి అధ్యక్షతన ఏఐటీయూసీ జెండా ఎగరవేయడం జరిగింది. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బాలస్వామి మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ 1886లో అమెరికా సామ్రాజ్యవాద దేశంలో చికాగో అనే నగరంలో అక్కడ కార్మికులకు 18 గంటలు ఎట్టి చాకిరి చేయించుకుంటున్న అమెరికన్ సామ్రాజ్యం వాదం పైన కార్మిక వర్గం తిరుగుబాటు చేసి ఎనిమిది గంటలు పని దినాల కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేసి వారి రక్తములో ఏర్పడిన జెండానే ఎర్ర జెండా కార్మికులందరూ ఏకంగా ఐ పోరాడి సాధించిన రోజే మేడే ఒకటో తారీకు కార్మిక దినోత్సవం గా ప్రతి సంవత్సరము కార్మిక వర్గం అంతా పండగల జరుపుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల నుండి అధికారంలోకి వచ్చి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడులుగా విభజించి పెట్టుబడిదారులు కార్పొరేట్ కంపెనీల కొమ్ముకాస్తున్నారని పరిశ్రమలలో గాని ఫ్యాక్టరీలలో గాని కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా 12 గంటల నుండి 15 గంటల వరకు ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారని వీటికి ఎటువంటి కనీస వేతనము గాని ఈఎస్ఐపీఎఫ్ ఏవి వర్తించకుండా కార్పొరేట్ కంపెనీలు కార్మికుల పట్ల హుకుం జారీ చేస్తున్నాయని ఈ విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకీభవిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా కార్పొరేట్ కంపెనీలలో కార్మికులకు 8 గంటల పని దినాలు అమలు చేయాలని కనీస వేతనం ఇవ్వాలని మంచి భోజనం సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్జహాన్, అంజనమ్మ, గుర్రమ్మ, రాధమ్మ, రాములమ్మ, సుజాత, లక్ష్మీబాయి, ఓబులేసు, ఆంజనేయులు, వలి, సాయి నగర్ చాంద్బాషా, రవి, శాదాబి, ఆంజనేయులు ,అంజి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మంచి సమాజ నిర్మాణంలో విలువల బడి పాత్ర అమోఘం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మంచి సమాజ నిర్మాణంలో విలువలబడి పాట చాలా కీలకమైనదని పలువురి వక్తులు పేర్కొన్నారు. కుందుర్పి మండల వ్యాప్తంగా అటు మహిళలకు స్వయం ఉపాధితో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్న ఏఎస్ (సమాజ క్రాంతి చారిటబుల్) ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలవలబడి ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులు బుధవారం స్థానిక ఫాదర్ కళ్యాణ మండపంలో ప్రారంభమయ్యాయి. ట్రస్టు వ్యవస్థాపకులు, ప్రముఖగాయకుడు, సేవాకర్త ఎస్.కె లెనిన్ బాబు అధ్యక్షతన శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత్రి శశికళ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంచిసమాజ నిర్మాణంలో విలువలబడుల పాత్ర కీలకం అన్నారు. ఐదురోజులపాటు జరగ బోయే శిక్షణ శిబిరంలో మొదటిరోజు రచయిత్రి శశికళ హాజరై భాషా సామర్థ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చారు. ఎస్కె చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్కే లెనిన్ బాబు మాట్లాడుతూ ఐదురోజులపాటు జరిగే శిక్షణ అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. మే7వ తేదీ నుండి వేసవి శిబిరం ప్రారంభమై నెలరోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ వేసవి శిబిరాలలో విద్యార్థినీ విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణకోసం లక్ష విత్తనలు తయారు చేయించి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తేదీన కుందుర్పి మండల వ్యాప్తంగా వెదజల్లుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు టి.రాజు, అశ్వత్ నారాయణ, విలువలబడి కోఆర్డినేటర్లు రఘువీరా, శ్రీకాంత్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెనుకొండ కోటపై వైసీపీ జెండా ఎగరవేస్తాం

**- ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి ప్రతి గడపకు సంక్షేమ పథకాల అందించి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తిగా నిలిచారని ఈ ఎన్నికల్లో కూడా పెనుగొండ కోటపై వైయస్సార్ జెండా ఎగరవేస్తామని మండల ఎంపీపీ రంగమ్మ వెంకటరత్నం, జడ్పిటిసి అశోక్ పేర్కొన్నారు. మేజర్ పంచాయితీలో మణికంఠ కాలనీ లో గడప గడపకు వెళ్లి మరోసారి పెనుగొండ కోటపై వైయస్సార్సీపి జెండా నీ ఎగరవేయాలని కోరడం జరిగింది. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ మండల కన్వీనర్ సజ్జ రెడ్డి, సత్యసాయి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్, సచివాలయ కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## టీడీపీకే కార్మికుల మద్దతు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థులకే వలస కార్మికుల మద్దతు ఇస్తున్నట్లు అఖిల భారత వలస కార్మికుల జాతీయ అధ్యక్షుడు మందడి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరు నగరంలో నివాసం ఉంటున్న ఆంధ్ర వలస కార్మికులను అఖిల భారత వలస కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిరోజు కలుస్తూ ఈ నెల 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ఉమ్మడి పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేయాలని తెలియజేస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తునట్లు వలస కార్మికుల సంఘం జాతీయ అధ్యక్షుడు మందడి భాస్కర్ తెలియజేశారు.

## ఏపీ రాష్ట్ర కాపునాడు సంక్షేమ సంఘం

# జిల్లా గౌరవాధ్యక్షులుగా దండా కృష్ణ ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన దండా కృష్ణ ప్రసాద్ ఏపీ రాష్ట్ర కాపునాడు సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఏపీ రాష్ట్ర కాపునాడు సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులుగా పంపిన నియామక ఉత్తర్వులు దండ కృష్ణ ప్రసాద్ బుధవారం అందుకున్నారు. రాష్ట్ర బలిజ, తెలగ, ఒంటరి, కాపు కులస్తుల ప్రయోజనాలకు, వారి శ్రేయస్సుకు కట్టుబడి ఉంటారన్న నమ్మకంతో, గతంలో కుల శ్రేయోభిలాషిగా కుల సంక్షేమం కోసం చేసిన, చేస్తున్న సేవలను గుర్తించి ఏపీ కాపునాడు సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు డీకే కృష్ణ ప్రసాద్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. కాపునాడు సంక్షేమ సంఘానికి తన వంతు సేవ చేసే అవకాశం కల్పించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.పి నారాయణస్వామి రాయల్ కు డీకే కృష్ణ ప్రసాద్ ధన్యవాదములు తెలిపారు. సంక్షేమ సంఘం సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన విలేకరులకు తెలిపారు.

## కార్మికుల హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలను కొనసాగిస్తాం

**-సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్,**

**రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** కార్మికుల హక్కుల సాధనకై ఎర్రజెండా ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలను నిర్వహించేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటామని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్ అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) ను పురస్కరించుకొని గోడ సల్లపల్లి గ్రామంలో రాళ్ల తిమ్మారెడ్డి తో కలిసి జెండా ఆవిష్కరించి మరియు, డి హీరేహాల్ మండల కేంద్రంలో హమాలీలు అంగన్వాడీలు ఆశ వర్కర్లు తో కలిసి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ లోకేష్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం మరియు శ్రామిక వర్గ హక్కులను సాధించడం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల త్యాగ దినమే మేడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షులు పెద్దన్న, ఉపాధ్యక్షులు లింగన్న, హమాలి సభ్యులు నాగరాజు, తిప్పేస్వామి, తమ్మయ్య, శంకరప్ప, గోవిందు, శశి కుమార్, అంగన్వాడి వర్కర్లు, ఎస్ రూప, భాగ్యవతి బాయ్, లక్ష్మీదేవి, ప్రమీల, హరిఫా, కె హేమావతి, ఎస్ రూపమ్మ, శిలాన్, మల్లమ్మ, జ్యోతి, సంధ్య, విజయమ్మ మరియు ఆటో యూనియన్ సభ్యులు అంజి, రమేష్, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి...



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న టిజిటి తెలుగు ఉపాధ్యాయుడు నటరాజరావు గుండెపోటుతో హఠాత్తుగా మరణించడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి తెలిపారు. బుధవారం మృతుడి స్వగ్రామం తగలకుంటకు తమ సిబ్బందితో కలిసి వెళ్లి మృతుడికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

# కార్మికుల హక్కులు కాపాడుకోవాలంటే ఎర్రజెండాతోనే సాధ్యం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రం లో బస్టాండ్ ఆవరణంలో పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, ఆటోకార్మికులు కలసి కార్మికుల దినోత్సవం ను (మే డే )ఘనంగా జరుపుకున్నారు. 138వ ఆవిర్భ దినోత్సవ సందర్భంగా కార్మికుల జెండాను పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, ఆటో కార్మికులు ఆధ్వర్యంలో జండా ను కార్మికులు ఆవిష్కరించారు. కార్మికులు నాయకులు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కార్మికులు 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో హె మార్కెట్ నందు జరిపిన ప్రదర్శన సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన కారణంగా మేడే అమరవీరుల స్ఫూర్తితో ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నామని వారి స్ఫూర్తితో 138వ మే డే ని కార్మికుల దినోత్సవంగా చిలమత్తూరు మండలంలో నిర్వహించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ప్రవీణ్ కుమార్, ఆదినారాయణ, చలపతి, రఫిక్, తులసి, పద్మావతి, ఉషారాణి, ఆదిలక్ష్మి, లక్ష్మి నరసమ్మ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : మాజీమంత్రి పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చం ద్ర బాబునాయుడు తోనే సాధ్యమని, జగన్ లాంటి ఆర్థిక నేరగా ళ్లతో నష్టమే తప్ప అభివృద్ధి శూన్య మని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆరోపించారు. బుధవారం వడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని ఎస్బిఐ సమీ పంలో జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅ తిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప, మల్లె లజయరాం, సిమెంట్ పోలన్న తో పాటు పలువురు వడ్డెరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లా డుతూ వడ్డెర్లకు తెలుగుదేశం పాలనా కాలంలోనే అన్ని రకా లుగా మేలు జరిగిం దని ఆయన అన్నారు. చంద్రబాబు నాయు డు, వడ్డెర్ల పట్ల చిత్త శుద్ధి కలిగి ఉన్నాడని, అందుకు నిదర్శనం వారికి అనేక పదవులు ఇచ్చాడని గుర్తు చేశా రు. వడ్డెర్లు ఐక్యతగా ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి ఉమ్మడి అభ్యర్థిని, పల్లె సింధూ ర రెడ్డిని అధిక మెజా ర్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తాను, తన కుటుంబం నిత్యము ఈ ప్రాంత ప్రజల సాధక బాధ కాల్లో పాలుపంచు కుంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, జగన్ మోసపూరిత మాట లకు నమ్మితే, ఈ ప్రాంతం పూర్తిగా నష్ట పోతుందన్నారు. ఇప్ప టికైనా వడ్డెర్లు, ఇతర సామాజిక వర్గాల వారు, తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరా రు. అనంతరం వడ్డెర కులస్తులు ఆయనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో, కన్వీన ర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి, పీట్ల సుధాకర్, మాజీ జెడ్పిటిసి, పిట్ట ఓబుల్ ఎద్దుల ప్రమోద్ రెడ్డి, సర్పంచ్ శివశంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీని వాసులు, రెడ్డి, రాజారెడ్డి, టిఎన్టియుసి నాయకులు నిజాం వలి, దిగువపల్లి అంజన్నప్ప, సుధాకర, మనోహర, మస్తాన మ్మ, తోపాటు నాయ కులు, కార్యకర్తల్లో పాల్గొన్నారు.

## టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :కార్మికుల సంక్షేమమే తమ చేయ మని తెలుగు దేశం, జనసేన ,బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నా రు. బుధవారం స్థానిక దగ్గుపాటి క్యాంపు కార్యాల యం ఎదుట కార్మికుల సమక్షంలో టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం టిడిపి పార్లమెంటు అధ్యక్షులు వెంకట శివుడి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ మేయర్ స్వరూప, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి కార్మికులకు శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆటో కార్మికులు టిఎన్టియుసి జండాలతో ఆటో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులను ఏకం చేసిన దినం మేడే అని కొనియాడారు. కార్మికులు వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు పోరాడి పనిగంటలను సాధించడం జరిగిందని స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశంలో రాష్ట్రంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు ఈ కార్యక్రమం కు భారీ ఎత్తున ఆటో కార్మికులు ట్రైలర్లు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, పోతుల మంజు, నాగరాజు, మంజుల నారాయణ, అర్జున, మధు, ముత్యాలు, సీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్‌కు ఆర్థిక సహాయం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పాస్టర్ అబ్రహంను అనంతపురం డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. నెహెమ్యా నాగరాజు, సభ్యులు బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ప్రార్థనలు చేశారు. త్వరలో జరిగే కిడ్నీ వ్యాధి ఆపరేషన్ కోసం పాస్టర్ అబ్రహంకు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ తరపున రూ.19,800 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ ,జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనషే, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. రూఫస్ కుమార్, పాస్టర్. శాంత వర్ధన్, పాస్టర్. జాషువా జహంగీర్ పాల్గొన్నారు.



# పోరాడి కార్మిక చట్టాలను కాపాడుకుందాం

### – మేడే వేడుకల్లో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం ( మే డే)ను అనంతపురము నగరంలో 138 వ మేడే ఉత్సవాలు ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవా రం ఘనంగా నిర్వహించారు. తొలుత అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, కొత్తూరు లారీ యూనియన్ వద్ద ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు నారాయణ స్వామి, పాతూరు,కొత్తూరు హమాలీ యూని యన్ల వద్ద జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, పవర్ ఆఫీస్ వద్ద జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, మున్సిపల్ కార్యాల యం వద్ద నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, చర్చ్ సర్కిల్ ఆటో స్టాండ్ వద్ద జిల్లా కార్యదర్శి రాజు, ఐ ఎం ఎఫ్ ఎల్ లిక్కర్ గోడౌన్ వద్ద జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,మెడికల్ కళాశా ల వద్ద నగర అధ్యక్షులు చిరంజీవి,సూపర్



స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మేడే ఉత్సవాల్లో పాల్గొని ఏఐటీయూసీ జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కార్మికులు పర్వదినాన్ని పురస్కరించుకొని ఏ ఐ టి యు సి జెండాలను కార్మికులు పెద్ద ఎత్తున ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నో సుదీర్ఘమైనటువంటి పోరాటాలు నిర్వహించి ప్రాణ త్యాగాలు చేసి బలిదానాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్లో తొలగించడానికి ఆయన వ్యతిరేకించారు, రానున్న కాలంలో కార్మికులందరూ ఏకతాటి పైకి వచ్చి పోరాడాలన్నారు, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు ఇబ్రహీం,వేణు, శివకృష్ణ, భాగ్యమ్మ, అక్బర్, నారాయణ, రామాంజినే యులు,నాగరాజు, వెంకటేష్, మురళి, రాంబాబు,ప్రసాద్, నాగేంద్రబాబు,బాబు,భాష తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడ్డ వర్గాలను రాష్ట్ర వెన్నెముకగా మార్చిన ఘనత వైసిపిదే..

### –హరీష్ కుమార్ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :గతంలో అన్ని రాజ కీయ పార్టీలు వెనుక బడ్డ వర్గాలను తమ పల్లకి మోసే బోయ లుగా వాడుతు న్నారని, అణగారిన వర్గాలకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగా లలో తగు ప్రాధాన్యత కల్పించి వెనుకబడిన కులాల ను రాష్ట్ర వెన్నె ముకగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కె చెందుతుందని యాదవ కార్పొ రేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం ముదిగు బ్బలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో యాదవ కార్పొ రేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడ్డ బడుగుల సమగ్ర అభివృద్ధి కోసం వైకా పా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికా రంలో ప్రాధాన్యత కల్పించి ఆ వర్గాలకు రాజకీయ పదవులు నామినేటెడ్ పోస్టులలో 50 శాతం వాటాను అందించడం జరిగిం దన్నారు. బడుగుల సంక్షేమం కోసం అభి వృద్ధి కోసం పలు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది పైగా యాదవ సామాజిక వర్గం నివసిస్తున్నారని వారి సమగ్ర అభివృద్ధి కోసం వైకాపా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథ కాల కింద సుమారు 15 వేల కోట్ల రూపా యలు మంజూరు చేయడం జరిగింద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన నలుగురికి ఎమ్మెల్సీ స్థానాలు, ఒకరికి మంత్రి పదవి, రాష్ట్రస్థాయి కార్పొ రేషన్ ద్వారా 13 మందికి పదవులు కేటాయించడం జరిగిం దన్నారు. ప్రత్యక్షంగా నామినేటెడ్ ద్వారా 700 మందికి పైగా పదవులు ఇచ్చిన ఘనత వైకాపాదే అన్నారు.చంద్రబాబు తన 14 సంవత్సరాల ముఖ్యమంత్రి పదవీ కాలంలో వెనకబడ్డ వర్గాలకు ఎటువంటి సాయం అందించలే దని విమర్శిం చారు. గత 20 సంవత్సరాలుగా ధర్మ వరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంక ట్రామిరెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి అండగా నిలుస్తున్నారన్నారు.



ప్రజల సమస్యలు పరి ష్కరించడానికి నిత్యం గుడ్ మార్నింగ్ కార్య క్రమం కాబట్టి పరిష్కా రానికి కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీల కతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత ఆధారంగా అందిస్తున్నారు. నియో జకవర్గంలోని బడు గుల సంక్షేమం కోసం పలు చర్యలు తీసు కోవడం జరిగిందని తెలిపారు. ధర్మవరం నియోజకవ ర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరా మిరెడ్డి సేవలను ప్రజలను గుర్తించా రని, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పై గెలవలేమని ఆలోచ నతో ఒక బీసీ సామా జిక వర్గానికి చెందిన నాయకుడిని బలిప శువును చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తు తం ఎన్నికలలో నిలు స్తున్న బిజెపి అభ్యర్థి ఎక్కడి వాడో ఎక్కడి నుండి వచ్చాడో తెలి యదని భవిష్యత్తులో ఎక్కడ ఉంటాడో తెలియదని ఆయన తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉండి కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డికి బడుగు, బలహీ నవర్గాలు అండగా నిలవాలని రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని, రాష్ట్రంలో వైకాపా పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం స్థానిక టీచర్స్ కాలనీ, ఆర్ అండ్ బి కార్యాలయం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సేవాదళ్ రాష్ట్ర కార్య దర్శి ఇందుకూరు నారాయణరెడ్డి, వైయస్సార్సీపి ఐటి విభాగం జోనల్ ఇంచార్జ మంజునాథ్ యాదవ్, లోకేష్ , గడ్డం వెంకటేశ్వర్ రెడ్డి, శ్రావణ్ కుల్లాయప్ప, సుదర్శన్, ఆజాద్, శ్యామ్, జయమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీఎస్ వలి ఆధ్వర్యంలో మే డే వేడుకలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టిఎస్ వలి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్మిక జెండాను ఎగరవేసి నాయకులు కార్యకర్తలకు కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ వలి మాట్లాడుతూ.. 29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై బిజెపిని ఓడిద్దాం.. దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు పరశురాముడు, సుజాతమ్మ, గౌస్, ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన, జిల్లా నాయకులు బాల కృష్ణ, ఆర్ వై ఏ నాయకులు హేమంత్, నరసప్ప, ఇస్మాయి ల్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్డీ పట్టా అందుకున్న కదిరివాసి కే అబ్దుల్ హక్

కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణానికి చెందిన కే. అబ్దుల్ హక్ కుప్పంలోని ద్రావిడ యూనివర్సిటీలో డాక్టర్ ప్రొఫె సర్ మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఫేమినిస్ట్ సెన్సిబిలిటీ ఇన్ పోస్ట్ ఇండిపెండెన్స్ ఇండియన్ ఇంగ్లీష్ ఫిక్షన్ అన్న అంశంపై పరిశోధనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరిశోధనకు గాను పీహెచ్డీ పట్టా పొందడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆయన బెంగళూరు నార్త్ యూనివర్సిటీ (కోలార్) లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచే స్తున్నట్లు తెలిపారు. కదిరి పట్టణానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అబ్దుల్ హక్ పీహెచ్డీ పట్టా పొందడంపై తల్లిదం డ్రులు అబ్దుల్ రహిమాన్, నూర్జహాన్ పాటు వారి స్నేహి తులు, కుటుంబ సభ్యులు పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



## సామాన్య ప్రజల భూ హక్కులను హరించే విధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

**– జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సామాన్య ప్రజల హక్కులను హరించే విధంగా వైసిపి ప్రభుత్వం 2023 అక్టోబర్ 31 న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్ల కలిగే అనర్ధాలపై కొందరు న్యాయవాదులు హైకోర్టుకు వెళ్తే కౌంటర్ దాఖలు చేయమనడంతో వైసిపి ప్రభుత్వం చట్టం మాత్రమే చేశామని అమలు చేయడం లేదని పేర్కొనిందన్నారు. ఇప్పుడు తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల నిసిగ్గుగా ఇది కేంద్రానికి సంబంధించిన చట్టం రాష్ట్రానిది కాదని చెబుతున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఏ కూటమిని గెలిపించకపోతే వైసిపి ఆకృత్యులకి అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ప్రజలు తమ భూ హక్కులను కాపాడుకోవాలని జయరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధే ఇండియా కూటమి ప్రథమ లక్ష్యం

**– ప్రధానిమోడీ, చంద్రబాబు, పవన్ ల చిత్రపటాలకు పాలాభిషేకం**



తనకల్లు, మేజర్ న్యూస్ : దేశ, రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమికి ప్రథ మ లక్ష్యమని తెలు గుదేశం ఉమ్మడి ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొ న్నారు. బుధవారం మండల పరిధిలోని ఈ తోడు గ్రామంలో ప్రజా రంజక మేనిఫెస్టో విడుదల చేసిన సంద ర్భంగా ప్రధాని మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయు డు, జనసేన అధ్య క్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగా మిగా అభివృద్ధి చెందా లంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావా లన్న భావన ప్రజల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నా రు. వైకాపా పార్టీని ఇంటికి పంపించాలి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీని అధి కారంలోకి తీసుకురా వాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీ నర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సోంపాలెం నాగభూషణ, ప్రవీణ్ కుమార్, స్థానిక నాయ కులు వెంకటరామిరెడ్డి గంగాధర శ్రీరాములు, మహిళలు యువకులు పాల్గొ న్నారు.

## ఎంపీపీ పదవి, ఎమ్మెల్యే కేతిరెడ్డి రాజకీయ భిక్ష : భాస్కర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ఎటువంటి ప్రజా బలం, రాజకీయ నేపథ్యం లేని అనామకుడైన ఆదినారాయణ యాదవ్ కు ఎంపీపీ పదవి ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పెట్టిన భిక్ష అని ముది గుబ్బ గ్రామ సచివా లయాల కార్యదర్శి భాస్కర్ అన్నారు. ధర్మవరం నియోజక వర్గ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం నిరం తరం పాటుపడుతున్న కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విమర్శించే స్థాయి ఎంపీపీ ఆదినారా యణ యా దవ్ కు లేదన్నారు.

వెనుక బడిన సామాజిక వర్గా నికి చెందిన వ్యక్తిగా భావించి కేతిరెడ్డి వెంక ట్రామిరెడ్డి ఆదినారా యణ యాదవ్ కు ఎంపీపీ పదవి అప్ప జెప్పారన్నారు. సొంత ఎంపీటీసీ స్థానం రిజర్వేషన్ కాగా మల్లేపల్లి రెండు నుండి ఏకగ్రీవంగా ఎంపిక చేసి ఎంపీపీ పదవి అప్ప జెప్పడం జరిగింద న్నారు. తన స్వలాభం కోసం పార్టీ కార్యక్ర మాలకు దూరంగా ఉంటూ పార్టీకి వెన్ను పొడిచారన్నారు. తన స్వలాభం కోసం సహక రించని అధికారులపై ఆరోపణలు తెచ్చా రన్నారు. రఘువీరా రెడ్డి ప్రాపకంతో సంపా దించుకున్నారన్నారు. పల్లె రఘునాథ్ రెడ్డిని మోసం చేసి ఆస్తులు కూడబెట్టుకున్నారన్నారు, నీతి నిజాయితీ ఉంటే పార్టీ సభ్య త్వానికి కాక ఎంపీపీ పదవికి రాజీనామా చేసి అదే స్థానం నుండి పోటీ చేసి గెలవా లన్నారు. ఈ కార్య క్రమంలో వైకాపా రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇందుకూరు నారా యణరెడ్డి, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్, మంజునాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలకు సన్నద్ధం కావాలి : జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కొండయ్య తో కలిసి జిల్లాలోని ఆయా రిటర్నింగ్ అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పనిచేస్తున్న అన్ని నోడల్ టీమ్ లు సమన్వయ సహకారాలతో అప్రమ త్తంగా ఉంటూ ఆయా విభాగాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 1 పార్లమెంటు,6 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద కల్పించిన వసతి ఏర్పాట్లపై ఆర్వోల ద్వారా ఆరా తీసిన అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి పెండింగ్ పనులు ఉండకూడదని సూచిం చారు. పోలింగ్ శాతం పెంపునకు చర్యలు తీసుకోవాలని,పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరగాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ను ఫెసిలిటేషన్ సెంటర్ లో వినియోగించుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో బిఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈనెల 4 ,6 తేదీల్లో పిఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. నేడు ఈవీఎంల రెండవ రా డమైజేషన్ కూడా పూర్తి అయిందని తెలిపారు. ఎన్ని కల కమిషన్ ఇచ్చిన గడువులోగా హోం ఓటింగ్ పూర్తి చేయాలన్నారు. 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్ లు, దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిన నేపథ్యంలో అర్హులైన వారిని గుర్తించి హోమ్ ఓటింగ్ కు అవకాశం ఇవ్వాలన్నారు. దీనికి సంబంధించి ఆయా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వచ్చిన దరఖాస్తులను ఆమోదించిన వారికి ఇంటి వద్దనే ఓటు వేసే విధంగా టీంలు ఏర్పాటుకు సత్వరచర్యలు చేపట్టాలని, రూట్ మ్యాపు ,షెడ్యూల్ ప్రకారం హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఓటరు తన ఓటు హక్కును స్వేచ్ఛగా, పారదర్శకంగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని టీముల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి – తాగునీటి పైపులైన్ ఏర్పాటుపై వాగ్వివాదం

**– పోలీసు స్టేషన్లో పలువురు నిందితులు**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి, మండలంలోని తంబళ్లపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పలువు రుపై సీఐ రాజశేఖర్రెడ్డి బుధవారం సాయంత్రం దురుసుగా ప్రవర్తించారంటూ పలువురు ఆందోళన చేపట్టారు. తంబళ్లపల్లిలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తలెత్తిందన్నారు. ఉదయం గంట పాటు మాత్రమే నీరు సరఫరా కావడంతో నీటి ఎద్దడి ఏర్పడుతోందన్నారు. తాగునీటి ఎద్దడిని తీర్చాలని గత ఆరు నెలలుగా పం చాయతీ సర్పంచుకు, అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. దీంతో చేసేదేమీలేక వారే స్వయంగా పైపులైను ఏర్పాటు చేసేందుకు చందాలు వేసుకొని పనులు ప్రారంభించారు. అందులో భాగంగా సత్యసాయిబాబా వాటర్ పైపు పగిలి పోయింది. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనాస్థలానికి వెళ్లిన సీఐ రాజశేఖర్రెడ్డి స్థానికులు దురుసుగా ప్రవర్ణించారంటూ మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల కోడ్ వేళ ఇష్టారాజ్యంగా ఎలా పనులు చేపడతారంటూ వారిపై చిందులు వేసినట్లు పేర్కొన్నారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన సీఐ పలువురుని పోలీసు స్టేషన్కు తరలించారు. పైపులైన్ ఏర్పాటుకు ఉపయోగించిన జేసీబీని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్కు తరలించారు. తమ కుటుంబాలకు తాగునీటి కోసం పైపులైను ఏర్పాటు చేసుకోవడం తప్పేంటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జైలుకు పంపితీరుతా లేకపోతే నా పేరు రాజశేఖర్రెడ్డి కాదంటూ వారిపై ధ్వజమెత్తారని వాపోయారు. దీంతో మహిళలు, స్థానికులు పెద్దఎత్తున పోలీసు స్టేషను వచ్చి ఆందోళన చేపట్టారు. తమ కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్ నుంచి బయటకు వదిలిపెట్టాలని మహిళలు, స్థానికులు పట్టుబట్టారు. ఈ విషయం పై వారి మధ్య గంటకు పైగానే వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు సీఐను నిలదీశారు. తాగునీటి కోసం స్వచ్ఛందంగా ప్రజలు ఏర్పాటు చేసుకుంటున్న పైపులైనుపై రాజకీయం చేయడం తగదని తెలుగు తమ్ముళ్లు విమర్శించారు. ఆందోళన ఉధృతం అవుతుందేమోనని గుత్తి సీఐ వెంకట రామిరెడ్డి తన సిబ్బందితో పామిడి పోలీసు స్టేషన్కు వచ్చారు. ఈ విషయంపై సీఐ రాజశేఖర్ రెడ్డిని అడుగగా ఎన్నికల వేళ ఎలాంటి అనుమతులు లేకుండా పైపులైన్ వేయకూడదన్నారు. తాగునీటి పైపులైనును పగులకొట్టినందుకు చట్టపరమైన చర్యల్లో భాగంగా పలువురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## టీడీపీ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ

**– టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరకు మద్ద తుగా పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతీ యువకులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు టీడీపీ యువ నాయ కుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొ న్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్ద తుగా బుధవారం ఆమె భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి మండలం బొగ్గలపల్లి, రామా పురం, గంగాపురం, చౌటకుంటపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. దొన్నికోట, కురుమాల పంచాయ తీలోని గ్రామాల్లో పల్లె కిషోర్ రెడ్డికి పూల వర్షం కురిపిస్తూ బాణ సంచా కాల్చి మహిళల హారతి పట్టి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ తెలు గుదేశం పార్టీ అధికా రంలోకి వస్తేనే నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తా యన్నారు. అదే విధంగా పరిశ్రమలు సాగునీరు తాగునీరు తీసుకురావడమే టిడిపి అధినేత చంద్రన్న లక్ష్యమ న్నారు. అదేవిధంగా కష్టాల్లో ఉన్న రైతాంగ అన్ని ఆదుకునేందుకు ప్రతి ఏటా అర్హులైన రైతులకు 20 వేల రూపాయలు పంట పెట్టుబడి ఆర్థిక సాయం అందిస్తామ న్నారు. అంతేకాకుండా సామాజిక పెన్షన్లను కూడా రూ.3000 నుంచి 4000లకు పెంచి టిడిపి అధి కారంలోకి వచ్చిన మరుక్షణమే వాటిని పంపిణీ చేస్తామ న్నారు. 18 సంవత్స రాలు నిండి 59 సంవ త్సరాలు కలిగిన మహి ళలకు ప్రతి ఏటా 18 వేల రూపాయలు ఆడ బిడ్డ నిధి కింద అంద జేస్తామన్నారు. 50 సంవత్సరాలు నిండిన బీసీ వర్గాలకు పెన్షన్స్ సౌకర్యం కల్పిస్తామ న్నారు. ఇంటికి మూ డు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించేం దుకు టిడిపి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి నట్లు తెలిపారు అంతే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామ న్నారు. టిడిపి అధికా రంలోకి రాగానే ప్రతి ఏటా నాలుగు లక్షల చొప్పున ఉద్యోగ అవకాశాలు కల్పించి ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఎందుకు ఇవ్వలేదని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అవి నీతి పాలన పోవాలం టే టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు రావాలంటే హిందూ పురం పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి పార్థసారథిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే మే 13న జరిగే సార్వ త్రిక ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభి మానులు తదితరులు పాల్గొన్నారు.